జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

bahujan bazaar

మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్

To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

సంపుటి 16 సంచిక 142 విశాఖపట్నం | గురువారం 18 జనవరి 2024 | 8 పేజీలు | వెల : 5.00

### చతికిలబడ్డ చేతికి..

# షర్మిల చేయూత అవుతారా..?

## రాజన్నబిడ్డ రూటు మార్చడానికి కారణమేంటి?



అమరావతి : ఏపీ.. వయా తెలంగాణ. సూటిగా సుత్తి లేకుండా చెప్పాలంటే ఒకప్పుడు అన్నవదిలిన బాణంగా రాజకీయాల్లోకి దూసుకొచ్చిన వైఎస్ షర్మిల రాజకీయ ప్రయాణం ఇది. ఇన్నాళ్లూ తెలంగాణే తన ప్రాణమన్న షర్మిల.. ఇప్పుడు సడెన్‌గా ఏపీ మంత్రం జపించడం చర్చనీయాంశంగా మారింది. ఏపీసీసీ చీఫ్‌గానూ బాధ్యతలు చేపట్టబోతున్న షర్మిల ఎలా ముందుకెళ్లబోతున్నారనేది ఆసక్తి రేపుతోంది. అంతేకాదు, అక్కడ సాధించనిదేంటి? ఇక్కడ సాధించబోయేదేమిటి? అనేమాట కూడా చర్చకు వస్తోంది. నిన్న మొన్నటి దాకా.. తెలంగాణే నా ఆశ, శ్వాస అంటూ రాజకీయం చేసిన వైఎస్ షర్మిల ఇప్పుడూ పూర్తిగా రూటు మార్చేశారు. తెలంగాణలో రాజన్న రాజ్యమే లక్ష్యంగా.. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించిన షర్మిల.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే.. తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. ఆమెకు సాదరస్వాగతం పలికిన కాంగ్రెస్ పెద్దలు.. ఆంధ్రలో పార్టీ బాధ్యతలను అప్పజెప్పేశారు. నాన్న, అన్నలకోసం నాడు కాంగ్రెస్‌పై యుద్ధం చేసిన షర్మిల.. ఇప్పుడు అదే కాంగ్రెస్ వేదికగా ఏపీలో రాజకీయాలు చేయబోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆమె కాదనుకున్న కాంగ్రెస్సే ఇప్పుడామెకు భవిష్యత్ రాజకీయవేదికగా మారింది. అయితే, పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న షర్మిళ ముందు చాలా సవాళ్లే ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీ వీడిన వారిని సొంతగూటికి రప్పించడం, కార్యకర్తల్లో మనోస్థైర్యాన్ని నింపడం అంత సులువైన పనేం కాదన్నది రాజకీయ విశ్లేషకుల మాట. రాజశేఖర్ రెడ్డి బిడ్డగా కాంగ్రెస్‌వారు షర్మిలను స్వాగతిస్తుంటే.. ప్రత్యర్థులు మాత్రం తమకెలాంటి నష్టమూ లేదంటున్నారు. ఏపీలోకి షర్మిల రీ ఎంట్రీపై.. రాజకీయంగా ఎలాంటి అభిప్రాయమున్నా.. ఇన్నాళ్లూ తెలంగాణ పల్లవి పాడిన ఆమె.. సడెన్‌గా ఏపీ చరణాన్ని ఎత్తుకోవడం వల్ల సాధించేదేమిటన్నదే చర్చనీయాంశంగా మారింది. సొంత పార్టీ పెట్టి మరీ తెలంగాణలో సాధించలేనిది.. ఇప్పుడు ఏపీలో చితికిపోయి ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారా సాధిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. రాజన్న బిడ్డ.. ఏపీలో ఏరాజ్యం కోసం పోరాడుతుందన్నదీ సస్పెన్స్‌గానే ఉంది. తెలంగాణ రాజకీయాల్లో YSRTPతో ఎలాంటి ప్రభావం చూపని షర్మిల.. ఏపీలో కకావికలమైన కాంగ్రెస్‌ను ఎలా కాపాడుతారని ప్రశ్నించేవారూ లేకపోలేదు. అసలింతకూ ఆమె సడెన్‌గా రూట్ మార్చి ఏపీవైపు దూసుకురావడం వెనక మతలబు ఏమిటన్నది కూడా ఇక్కడ డిస్కషన్ పాయింట్ అవుతోంది. రాబోయే రోజుల్లో వీటన్నింటికి ఆమె ఏవిధంగా సమాధాన చెబుతారో? ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో? చూడాలి.

### నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇకపై

# కేఆర్ఎంబీ చేతుల్లోకి!



హైదరాబాద్: నాగార్జున సాగర్ ప్రాజెక్టు భద్రత సహా కార్యకలాపాలను కృష్ణా నది యాజమాన్య బోర్డుకు అప్పగించాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. 2023 డిసెంబర్‌లో సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో బుధవారం ముఖర్జీ ఇరు రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అధికారులు శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ ప్రభుత్వ చేతుల్లో ఉందని ముఖర్జీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన దేబశ్రీ ముఖర్జీ నాగార్జున సాగర్ వ్యవహారంపై మాత్రమే మాట్లాడాలని కోరారు. అయితే కేఆర్ఎంబీకి నిర్వహణ బాధ్యతలు అప్పగించడంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్గతంగా చర్చించుకుని చెప్తామని కేంద్ర అధికారులకు తెలిపారు. విద్యుత్తు ప్రాజెక్టులు సహా... ప్రాజెక్టు పరిధిలో ఉన్న అవుట్‌లెట్స్, సాంకేతిక పరిమితులు వంటి విషయాలపై కూడా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అధికారులు తెలిపారు. టెక్నికల్ ఇష్యూస్ పై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చొని చర్చించుకోవాలని జలశక్తి కార్యదర్శి సూచించారు. సాగర్ పరిధిలో సీఆర్పీఎఫ్ భద్రతను కొనసాగించడంపై ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎంల భేటీ సారాంశ నివేదిక పంపిన తరువాత మరో సారి సమావేశం ఉంటుందని ముఖర్జీ తెలిపారు.

# కాంగ్రెస్ గూటికి జగన్ సోదరి సునీత!



అమరావతి : ఏపీలో వైసీపీ చీఫ్, సీఎం జగన్‌కు మరో చెల్లెలు షాక్ ఇవ్వబోతోంది. జగన్ సోదరి, వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీత రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలు అడుగు పెడుతున్నారు. ఆమె త్వరలో కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. షర్మిల పీసీసీ అధ్యక్షురాలుగా ఏపీలో చక్రం తిప్పబోతున్న సమయంలో సునీత కూడా కాంగ్రెస్ లో జాయిన్ అవ్వాలనుకోవడం రాజకీవర్గాల్లో సంచలనం సఅష్టిస్తోంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య తరువాత ఆమె కుమార్తె సునీతా రెడ్డి యాక్టివ్ అయ్యారు. వివేకా హత్య కేసులో సీబీఐ విచారణకు కీలకమైన సమాచారం ఇచ్చారు. అంతేకాదు.. కోర్టుల్లో కేసుల్లో కూడా సునీత ఇంప్లీడ్ అయ్యారు. తన తండ్రిని చంపిన వారికి శిక్ష పడాలని న్యాయ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు ఏపీలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి సునీత అడుగు పెట్టబోతున్నారు. వైఎస్ జగన్‌కు అపోజిట్ గా కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. ఇప్పటికే సోదరి షర్మిల ఏపీ పీసీసీ పగ్గాలు చేపట్టడంతో తాను కూడా ఆ పార్టీలోనే జాయిన్ అవ్వాలని సునీత నిర్ణయించారు. అంతే కాదు పార్టీ ఆదేశిస్తే కడప ఎంపీగా లేదంటే పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని సునీత నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.

# ప్రజలకు ఏదీ ఉచితంగా ఇవ్వొద్దు..

### ప్రభుత్వాలకు మాజీ ఉప రాష్ట్రపతి సలహా..



నర్సారావుపేట : ఏదీ ప్రజలకు ఫ్రీగా ఇవ్వకూడదు.. విద్య, వైద్యం మాత్రమే ఫ్రీగా ఇవ్వాలన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు.. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఓ ప్రైవేట్ స్కూల్ ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఇక, ఏ ప్రభుత్వాలు అయినా సరే పోటాపోటీగా ఉచితాలు ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు.. ప్రజలకు ఏదీ ఫ్రీగా వద్దని, విద్య, వైద్యం ఉచితంగా అందజేయడంలో తప్పు లేదన్నారు..

ఫాస్ట్ ఫుడ్స్ కు దూరం.. వ్యాయమానికి దగ్గర..

మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ ఏదో ఒక వ్యాయామం తప్పకుండా చేయాలని సూచించారు. మనం పోయిన తర్వాత మనల్ని నలుగురు గుర్తుంచుకోవాలి అంటే కచ్చితంగా మంచి పనులు చేయాలన్నారు. శారీరకంగా దృడంగా ఉంటేనే, మానసికంగా ధృఢంగా ఉంటారు.. ప్రతిరోజూ యోగ చేయడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు మనదేశంలో ఉన్నన్ని రుచులు దేశంలో మరెక్కడా లేవన్నారు.. ఇంట్లో వంట రూమ్, పూజా రూమ్ తప్పకుండా ఉండాలన్నారు. ఇటీవల ఫాస్ట్‌ఫుడ్ కల్చర్ కి బాగా అలవాటు పడుతున్నారు.. అది ఆరోగ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదన్నారు వెంకయ్యనాయుడు.

ముందు తెలుగు.. ఆ తర్వాతే ఇంగ్లీష్..

ఇంగ్లీష్ నేర్చుకోండి.. కానీ, తెలుగుని మర్చిపోవద్దు అన్నారు. ప్రతి మనిషి, ప్రతి రోజు తెలుగులో మాట్లాడితే బాగుంటుంది.. ప్రతి వ్యక్తికి మొదటి మన దైవం కన్న తల్లిదండ్రులే అనేది గుర్తించాలన్నారు. మాతృభాషను మొదట చదువుకుని ఆర్వాత ఇంగ్లీష్ భాషపై మక్కువ పెట్టుకోవాలన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి..

## ఈసీ ఆదేశాలతో ఏపీలో పలువురు తహసీల్దార్లు బదిలీ

అమరావతి : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్‌లో పలువురు తహశీల్దార్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జోన్-4 పరిధిలోని 21 మంది ఎమ్మార్వోలను బదిలీ చేస్తూ సీసీఎస్ఏ కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నేపథ్యంలో బదిలీ అయిన తహసీల్దార్లు సంబంధిత కలెక్టర్లకు రిపోర్టు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓటర్ల నమోదులో అధికార పార్టీ బోగస్ ఓటర్లను చేర్పించిందని వచ్చిన ఆరోపణలపై ఎన్నికల సంఘం ఏపీపై ప్రత్యేక దృష్టిని సారించింది. ఇటీవల రెండు రోజుల పాటు ఏపీలో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారుల వ్యవహారంపై మొట్టికాయలు వేసింది . ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంతవాతావరణంలో జరిపేందుకు అధికారులు ఇప్పటి నుంచే అన్ని చర్యలు తీసుకోవాలని సూచించింది .

# సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పై పోలీసుల డేగ కన్ను



ఎన్టీఆర్ జిల్లా: సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశంతో ఎన్టీఆర్ జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. అసాంఘిక శక్తులు, అక్రమ మద్యం రవాణా వంటి వాటిపై డేగ కన్ను పెట్టిన పోలీసులు, తనిఖీలు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న మద్యం నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు.

(మిగతా 2లో..)

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్ష్మీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## వినియోగదారుని సంరక్షణతోనే..

# వాణిజ్యరంగం బలోపేతం

ప్రపంచంలో ఏదేశ వాణిజ్య రంగమయినా బలోపేతం కావాలంటే వినియోగదారులకు నాణ్యమైన వస్తువుల్ని అందించాలి. నాసిరకం ఉత్పత్తుల్ని మార్కెట్లో కి తీసుకురావడం వల్ల ఆయా దేశాల వాణిజ్యరంగం, ఆర్థికవ్యవస్థలు కుదేలయిపోతాయి. వాటి అంతర్జాతీయ మార్కెటింగ్ పడిపోతుంది. అంతేగాక వినియోగదారుల హక్కుల్ని కాలరాసి వాణిజ్యంలో వృద్ధిరేటు పెంచడం వీలుకాదు. 1985 లో ఐక్యరాజ్యసమితి వినియోగదారుల హక్కులను గుర్తిస్తూ తీర్మానం చేసి ఆమోదించారు. దీనిప్రకారం భారతదేశంలో వినియోగదారుల రక్షణ చట్టం 24 డిసెంబర్ 1986న రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. వినియోగదారుల హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నారు. వినియోగదారులు నేరుగా మార్కెట్లో పాల్గొనేలా చేయడం ద్వారా ప్రజా సంక్షేమాన్ని సాధించడం ఈ చట్టం లక్ష్యం. ఇది ప్రైవేట్, ప్రభుత్వ రంగాల ద్వారా అన్ని వస్తువులు, సేవలను అందిస్తుంది. ఇది వినియోగదారుల హక్కులను అమలు చేయడానికి తయారీదారులు, వ్యాపారులు, విక్రేతలు సేవల ప్రదాతల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి వినియోగదారుల చేతిలో ఒక ఆయుధం కావడం విశేషం. సంరక్షించబడే హక్కు వినియోగదారులకు ఆస్తి, ప్రాణాలకు హాని కలిగించే ఉత్పత్తులు, వస్తువులు లేదా సేవల నుండి రక్షిస్తుంది. ఎలక్ట్రికల్ ఉపకరణాలు, గ్యాస్ సిలిండర్లు మొదలైన వస్తువులలో తయారీ లోపం వినియోగదారుని ఆరోగ్యం, ప్రాణం, ఆస్తికి హాని కలిగించవచ్చు. రక్షించబడే హక్కు వినియోగదారులకు కొనుగోలు చేయడానికి ముందు వస్తువుల హామీ నాణ్యతపై పట్టుబట్టే హక్కును ఇస్తుంది. వారు అగ్మార్క్ లేదా ఐఎస్ఐ ఆమోదించిన ఉత్పత్తిని ఎంచుకోవాలి. ఇ-కామర్స్లో అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుంచి వినియోగదారులను రక్షించడానికి, వినియోగదారుల వ్యవహారాల విభాగం ఇప్పటికే వినియోగదారుల రక్షణ చట్టంలోని నిబంధనల ప్రకారం వినియోగ దారుల రక్షణ (ఇ-కామర్స్) రూల్స్, 2020ని వెల్లడించింది. ఈ నియమాలు ఇంటర్- ఎలియా, ఇ-కామర్స్ ఎంటిటీల బాధ్యతలను వివరిస్తాయి.



కస్టమర్ ఫిర్యాదుల పరిష్కారానికి నిబంధనలతో సహా మార్కెట్ ప్లేస్, ఇన్వెంటరీ ఇ-కామర్స్ ఎంటిటీల బాధ్యతలను పేర్కొంటున్నాయి. వీటి అమలుకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. నిర్బంధ వాణిజ్య పద్ధతులు, దోపిడీకి వ్యతిరేకంగా పరిహారం కోరే హక్కు వినియోగదారులకు వుంటుంది. వినియోగదారు న్యాయమైన పరిష్కార హక్కును కలిగి వుంటారు. పరిహారం డబ్బు, లోపభూయిష్ట వస్తువుల మరమ్మత్తు లేదా వినియోగదారు సమస్య ప్రకారం సమవస్తువులను భర్తీ చేయాలి. లోపభూయిష్ట వస్తువులు, నిర్లక్ష్య సేవలు, అన్యాయమైన వాణిజ్య విధానాలతో సహా అన్ని దోపిడీల నుంచి వినియోగదారులను ఈ చట్టం రక్షిస్తుంది. వినియోగదారుల ఉద్యమంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. భద్రత హక్కుతో వినియోగదారుల ఆరోగ్యం, జీవితాల్ని రక్షించేందుకు ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయి. పోటీ ధరలలో లభించే వస్తువులు, సేవల మధ్య ఎంచుకునే స్వేచ్ఛను వినియోగదారుల చట్టాలు కల్పిస్తున్నాయి. ఏదైనా వస్తువు, సేవ నాణ్యత, ధర, స్వచ్ఛత, శక్తి, వినియోగం, తయారీ తేదీ, గడువు ముగియడం మొదలైన వాటి గురించి సమాచారాన్ని అందిస్తుంది. ప్రభుత్వం వినియోగదారుల ఫిర్యాదులను వివిధ పద్ధతుల ద్వారా స్వీకరించి పరిష్కరిస్తుంది. వినియోగ దారుడు తాను కొనుగోలు చేసిన ప్రదేశంలో కాకుండా నివాసముండే ప్రాంతంలో కమిషన్కు ఫిర్యాదు చేయొచ్చు. భారతదేశంలో అక్రమ, మోసపూరిత వాణిజ్య పద్ధతులకు వ్యతిరేకంగా న్యాయబద్ధ పరిష్కారం, పరిహారాన్ని వినియోగదారులు పొందుతున్నారు. అంతేగాక ఈ చట్టం వినియోగదారులకు విద్యాహక్కు కల్పించింది. వినియోగదారుల రక్షణ చట్టం డిసెంబర్ 2002లో సవరణలు జరిగాయి. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ తప్పుదోవ పట్టించే ప్రకటనలకు వ్యతిరేకంగా చర్య తీసుకుంటుంది. చట్ట ప్రకారం జరిమానాలు విధిస్తోంది. వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్లను, వినియోగదారుల ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పరిష్కార ఏజెన్సీలను ఏర్పాటు జరిగింది. వస్తువులు, సేవల విలువ రూ.1 కోటి కంటే తక్కువ ఉన్న ఫిర్యాదులపై జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చర్యలు తీసుకుంటుంది.

రాష్ట్ర కమిషన్ జిల్లా కమిషన్ ఆమోదించిన ఉత్తర్వుల నుంచి అప్పీళ్లను స్వీకరిస్తుంది. దీనితో పాటు రూ.1 కోటి నుంచి రూ. 10 కోట్ల కంటే తక్కువ విలువ ఉన్న ఫిర్యాదులను పరిష్కరిస్తుంది. రూ.10 కోట్లకు మించిన ఫిర్యాదులు జాతీయ కమిషన్ పరిధిలోకి వెళ్తాయి. ఆపై వివాదాలు సర్వోన్నత న్యాయ స్థానంలో పరిష్కారమవుతాయి. ఈ విధంగా వినియోగదారుల సంరక్షణ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు ఎరువులు సరఫరా చేసే సమయంలో డీలర్ల మోసాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంది. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో జిల్లాల వినియోగదారుల కమిషన్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. వస్తు పంపిణీతో, అమ్మకాలతో ముడిపడి వున్న అన్ని ప్రభుత్వశాఖలు పారదర్శకంగా పనిచేస్తున్నాయి. వినియోగదారుడి సంరక్షణకు ప్రభుత్వాలు కట్టుదిట్టమైన విధానాలను అమలు చేస్తున్నాయి. ఇటువంటి జాగ్రత్తలతో దేశ, రాష్ట్ర వాణిజ్యరంగాల బలోపేతానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. వినియోగదారుల కొనుగోలుశక్తి, సంతృప్తి దేశ ఆర్థికపురోగతిని ప్రభావితం చేస్తుందని నిపుణులు పేర్కొంటున్న సంగతిని గుర్తు చేసుకోవచ్చు.

## భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి

# ఏటిపిపి తరపున ఎన్ సంధ్య పోటీ



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి):ప్రతీ కుటుంబాన్ని లక్షలాదికారుల్ని చేయడమే కాకుండా, బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేయడం తో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 12 గ్యారెంటీలను తన మేనిఫెస్టో లో పొందుపరిచిన ఆల్ తెలుగు ప్రజా పార్టీ రానున్న ఎన్నికలలో భీమిలి నియోజకవర్గం నుంచి ఎన్ సంధ్య అసెంబ్లీకి పోటీ చేస్తారని ప్రకటించింది. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నేరెళ్ల కోటేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్. కటికల శివ భాగ్యారావు ఆదేశాల ప్రకారం తాను నియమిస్తున్నట్లు ప్రకటించారు ఈ నాయకులు 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు, 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఏటీపీ పార్టీ ఆయా నియోజకవర్గాలలో విజయడంఖా మ్రోగించేలా కృషి చేస్తారని ఆయన తెలిపారు. ప్రతీ జిల్లాలోని పరిశీలకుల సమన్వయంతో నియోజకవర్గంలోని గడప గడపకు ఆల్ తెలుగు ప్రజాపార్టీ మేనిఫెస్టో ను 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి తద్వారా అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

# బడుగు బలహీన వర్గాలలో సముచిత స్థానం సంపాదించుకున్న వేల్పుల రవికుమార్



జగ్గయ్యపేట జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధిఅతను ఒక సైన్యం.అతనుఒక వ్యక్తి కాదుఒక మ హాశక్తి. నిరు పేదల గుండెల్లో, బడుగు బలహీన వర్గాల ప్రజల్లో ఒక సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసుకున్న పేదల పెన్ని ధి. విద్యార్థి దశ నుండే సామాజిక అస మానతలను చీల్చి చండాడిన ఒక అసమాన పోరాట యోధుడు. పేదలకు అండగా నాటిప్రజా వ్యతిరేక తె లుగు దేశ ప్ర భుత్వాల చర్యలకు వ్యతిరేకంగా ఉద్య మించిన పో రాట యోధుడు.. కృష్ణాజిల్లాలో షెడ్యూల్డ్ కులాల్లో అత్యంత సీనియర్ నాయకుడు. తన అద్భు తమైన వాగ్ధాటితో మంత్రముగ్ధుల్ని చేసి వారిలో పో రాటపటి మ రెగల్చగలిగిన బడుగుల నాయకుడు అతను. ఏం జరిగిందో.ఏమో కానీ రాజకీయాల్లో ఎక్కడో అత్యున్న త స్థానంలో ఉండవలసిన అతను ఒక సా మాన్య కా ర్యకర్తగా మిగిలిన వైఎస్ఆర్సిపి సీనియర్ నేత అత ను. అతను ఎవరో కాదు.ప్రత్యర్థుల గుండె ల్లో అప్పు డు ఇప్పుడు ఎప్పుడూ సింహ స్వప్నమై ని జాయితీ గా నిలబడిన వేల్పుల రవి కుమార్.ఆయన పై మే ము అందిస్తున్న వాస్తవ కథనం వామపక్ష విద్యార్థి సంఘం నాయకునిగా విద్యార్థి సమస్యలపై గళం వి ప్పిన నేత అతను.ఆ తర్వాత కృష్ణాజిల్లాలో ప్ర జల తో మమేకమై ఎన్నో పోరాటాలలో ప్రత్యక్షంగా పా ల్గొ న్నారు. కృష్ణా జిల్లాలో ముఖ్యంగా నందిగామ జగ్గ య్యపేట, తిరువూరు, నూజివీడు మైలవరం ప్రాంతా లలో ప్రజా ఉద్యమాలలో తన పాత్రవిశిష్టమైనది. స్వ ర్గీయ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అత్యంత విధేయుడు.స్వర్గీయ వైయ స్సార్ ఆయనకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామకం అందజేశారు.. కృష్ణాజిల్లాలో రాజశేఖర్ రెడ్డి అడుగుజాడలో కాంగ్రెస్ జెండా పట్టి ప్రధాన పాత్ర పోషించాడు. స్వర్గీయ వైయస్సార్ మరణాంతరం ఏ ర్పాటుచేసిన ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక్క క్షణం ఆ లోచించకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడి చాడు.జగన్మోహన్ రెడ్డి కృష్ణానది తీరంలో ఏర్పాటుచే సిన లక్ష దీక్ష బహిరంగ సభలో అర్ధగంటసేపు అనర్గ ళమైన తన వాగ్దాటితో కార్యకర్తలను ఉత్సాహపరిచా రుతొలి జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభా నుతో కలసి కృష్ణాజిల్లా అంతా పర్యటించి వైయస్సార్ కాంగ్రె స్ పార్టీకి జవసత్వాలు నూరి పోశాడు.2014 లో ఆయనకు తిరువూరు నియోజకవర్గ అభ్యర్థిత్వం వ స్తుందని అందరు ఊహించారు. వైయస్ జగన్ మోహ న్ రెడ్డి ఆయనకు తిరువూరు ఇస్తానని మాట ఇచ్చా రు. కానీ అవకాశం రాలేదు రవికుమార్ ఎప్పటిలా గానే ఉత్సాహంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. మరలా ఇప్పుడు ఎక్కడో ఒకచోట ఎమ్మెల్యే సీటు వస్తుందనిభావిస్తున్నారు... ఏ పదవులు ఆ శించకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డిమీద నమ్మకం, ప్రేమతో ఆయన ఆ పార్టీలో కొనసాగుతున్నారు.. సీ టు రాలేదేమి అని ఎవరైనా ప్రశ్నిస్తే నవ్వుతూ పదవు లు ముఖ్యం కాదు ఈ రాష్ట్ర భవిష్యత్తు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమని వేల్పుల అంటుంటారు.ఇటు ప్రభు త్వంలో కానీ, అటు పార్టీలో కానీ ఏ పదవి లేకుండా అనేక సంవత్సరాలు పాటు పార్టీకి సేవలు అందించ డం ఆయన నిజాయితీ .. తనకన్నా జూనియర్లు, రా జకీయ ఓనమాలు తెలియని వారు వేదికలపై కూ ర్చున్నా ,తను క్రింది సీట్లలో కూర్చోనడానికి రవికు మార్ ఎన్నడూ భేషా లకు పోలేదు.. సీనియర్ నాయ కులు అందరూ ఆయనను రవన్న అనిప్రేమతో పిలు స్తారు.ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల సీట్లు కేటాయిస్తున్న సమయంలో రవన్న పేరు మళ్లీ తెరపైకి వచ్చింది .. 2014 నుండి నేటి వరకు ఎమ్మెల్యే సీటు, ఏ పదవి రాకున్నా ఆయన పార్టీలోనే నిజాయితీగా ఉత్సాహం గా పనిచేయడం గొప్ప విషయం.ఏ పాప మో. ఏ శాప మో కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వేల్పుల రవికు మార్ కు అన్యాయం జరిగిందని అంగీ కరించక తప్ప దునిన్న గాక మొన్న వచ్చినవాళ్ళు వైయస్సార్ కాంగ్రె స్ పార్టీలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అయ్యారు. అ త్యంత గుర్తింపు,ధైర్య సాహసాలు, వా గ్దాటి, పోరాట పటిమ ఉన్న రవికుమార్ కు సముచిత స్థానం లభి స్తుందనిఆశిద్దాం

# అత్యంత భక్తిశ్రద్ధలతో ధనుర్మాస సామూహిక విశేష గోపూజలు : కనుల పండగ గోమాతల శోభాయాత్ర



చీరాల, జనవరి 17, ప్రజాపాలన : కనుమ పండుగ సందర్భంగా, చీరాల పాపరాజుతోటలోని, శ్రీ కృష్ణ గోశాల కమిటీ వారి ఆధ్వర్యంలో, అత్యంత భక్తిశ్రద్ధలతో, ధనుర్మాస సామూహిక విశేష గోపూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గోమాత ల శోభాయాత్ర కనుల పండువగా జరిగింది. శ్రీకృష్ణ భగవానునికి, గోవు కు గల అవినాభావ సంబంధాన్ని తెలియజేస్తూ, గోమాతలకు విశేష పూజలు నిర్వ హించారు. శ్రీకృష్ణ గోశాల గౌరవాధ్యక్షులు పచ్చిపులుసు వెంకట దుర్గా కుమార్, అధ్యక్షులు లయన్ దేవకి సుబ్బారావు, కార్యదర్శి నీరుకట్టు నరసింహారావు, కోశాధికారి నేరేళ్ల చంద్రశేఖరరావు ల ఆధ్వర్యంలో, నగరోత్సవ కన్వీనర్లు నేరేళ్ల శంకర్, గుంటూరు సుబ్రహ్మణ్యం, అచ్యుత శేషగిరిరావు, బాలి జాగినాయుడు ల పర్యవేక్షణలో, కమిటీ సభ్యుల సహకారంతో, అత్యంత వైభవంగా, మేళతాళాలతో, కనకపు తప్పెట్లతో కోలాట భజనలతో, వివిధ మహిళా సమాజాల వారిచే, గోమాత నగరోత్సవం ఘనంగా జరిగింది. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళల కు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు. దీనికి ప్రోగ్రాం కన్వీనర్గా లయన్ కొండవీటి శ్రీనివాసరావు వ్యవహరించగా, ప్రోగ్రామ్ కన్వీనర్లుగా లయన్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు మాస్టారు, చక్కా చెన్న నారాయణ, నూనె శ్రీనివాసరావు, ఎస్.ఆర్.శ్రీను, అక్షింతల శ్రీనివాస రావు లు వ్యవహరించారు. ఆయా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పై పోలీసుల డేగ కన్ను

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర గస్తీ నిర్వహించి పెద్ద ఎత్తున నాన్ డి పి ఎల్ మద్యం, అక్రమ రవాణా చేస్తున్న నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటి వివరాలను విజయవాడ నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా బుధవారం సాయంత్రం విలేకరులకు వివరించారు. విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా మాట్లాడుతూ డీపీఎల్ , నాన్ డీపీఎల్ , ఐడి లిక్కర్ ను అరికట్టాలనే ఉద్దేశంతో ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశంతో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టాం అన్నారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా 352 లీటర్లు మద్యం ఒక గోడౌన్ లో పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఢిల్లీ, హర్యానా నుండి దిగుమతి చేసుకోని, ఇక్కడ అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు, బంగారం, వెండిని కూడా స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. షుమారు 90 లక్షల నాన్ డీపీఎల్, ఐడి లిక్కర్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. రూ కోటి 83 లక్షలు నగదు కూడా స్వాధీనం చేసుకున్నం అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో 24 గంటల పాటు ముమ్మర గస్తీలు, చెక్ పోస్ట్ ల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# ప్రజా రంజకమైన పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు



బాపట్ల, జనవరి 17, ప్రజా పాలన : ప్రజా రంజకమైన పాల న కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమ ని, కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు.బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణమండపం నందు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృ త సమావేశం, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజి బాబు ఆధ్వర్యంలో జరి గింది. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లాలోని ఏడు నియోజకవర్గా ల నుండి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు అత్యధికసంఖ్యలో పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంజి బాబు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రంలో ప్రజారంజకమైన పాలన అంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందన్నారు. ఇప్పుడున్న ప్రస్తుత పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నా రన్నారు. ఎక్కడ చూసినా దాడులు,మానభంగాలు తప్ప, ప్రజలకు అవసరమైన పాలన ఎవరూ చేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేది మొదటి నుండి ఉన్న పార్టీ, అలాంటి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఏ కార్యకర్తను కూడా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పటికీ మర్చిపోదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం బాపట్ల జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల కార్యకర్తలు, నాయకులను, అధిష్టానం ఎప్పుడూ గుర్తు పెట్టుకునే ఉంటుందని అంజిబాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు మర్చిపోయారని, మోడీ ప్రభుత్వం అందర్నీ నమ్మిస్తున్నప్పటికీ, ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా, పనిచేస్తుందన్న విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే ధ్యేయంగా పెట్టుకొని, కాంగ్రెస్ పార్టీ నాయకులంతా పనిచేయాలని, ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. అదేవిధంగా బాపట్ల పార్లమెం టు నుండి జెడి శీలం ని, రాబోయేఎన్నికలలో అత్యధిక మెజారిటీతోగెలిపిం చబోతున్నామని, ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానం చెప్పారు.

రాబోయే ఎన్నికలలో మన ఐక్యత చూసి, మన ఐక్యత అనేది మిగతా పార్టీ లకు చెంపపెట్టు లా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాని కి ఏడు నియోజకవర్గాల నుండి అత్యధిక సంఖ్యలో విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు, ప్రతి ఒక్కరికి గంటా అంజిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాదిగ, రెల్లి, డెక్కలి ఉపకులాల రాజకీయ మహాప్రస్థానం జయప్రదం చేయండి

**దండు. వీరయ్య మాదిగ పిలుపు**



యర్రగుంట్ల ప్రజా పాలన ప్రతినిధి:2024 లో జరగనున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రస్తుతం ఉన్నటువంటి రిజర్వేషన్ల స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో దళితులకు ప్రాతినిధ్యం కల్పించే అంశాలపై AP MRPS ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో మాదిగల రాజకీయ మహాప్రస్థానం మొదటి సమావేశం జరగనున్నది ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ లోని AP MRPS ముఖ్య ప్రతినిధుల బృందం హాజరుకావాలని ఈరోజు యర్రగుంట్ల కు వచ్చిన AP MRPS రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొదలు కొని రాష్ట్ర విభజన అనంతరం వరకు ప్రస్తుతం ఉన్నటువంటి షెడ్యూల్డ్ స్థానాలు కొత్తగా పెరగలేదు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో 29 అసెంబ్లీ స్థానాలు 4 పార్లమెంట్ స్థానాలు ఉండగా ఇందులో 21 మంది మాల సామాజిక వర్గం సభ్యులు 3 పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారని మాదిగలు 8 మంది ఎమ్మెల్యేలు 1 పార్లమెంటు సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 ఎన్నికల్లో మాదిగలకు అన్ని పార్టీలు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని అంశంపై విజయవాడలో రాష్ట్ర ప్రతినిధుల సమావేశం జరుగుతుందని AP MRPS రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చర్మ, డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు నాగభూషణం జమ్మలమడుగు అధ్యక్షులు కొమ్ము. రఘు రాముడు ఎర్రగుంట్ల మండల అధ్యక్షులు బూచుపాటి రామాంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య ఎర్రగుంట్ల మండల ప్రచార కార్యదర్శి ఓబులగాల్ల. చంద్ర ఓబులేసు గంగాధర్, వెంకటేశు, మాతయ్య , సుబ్బయ్య లు పాల్గొన్నారు.

## బద్వేల్ టిడిపి అభ్యర్థి రోశన్న సతీమణి ప్రచారం



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి: పోరమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ బూత్ నెంబర్ 78 వార్డ్ నెంబర్ 8లో టిడిపి అభ్యర్థి బొజ్జ రోషన్న గారి సతీమణి అరుణమ్మ ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హబీబునిస మరియు కార్యకర్తలు మల్లీ స్టూడియో లక్కిలేని మల్లికార్జున చిన్నబాబు బాలరాజు మరియు కార్యకర్తలు వందలాది మంది జరిగింది.

## గెలిచేది ఖాయం..,అత్యధిక మెజార్టీయే లక్ష్యం: ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చిన ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, జనవరి 17, ప్రజాపాలన : వైసిపి చీరాల నియోజ కవర్గ ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ గెలిచేది ఖాయమని, చీరాల నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాల పై తనకు నమ్మకం ఉందని, అత్యధిక మెజార్టీ తీసుకురావడమే లక్ష్యంగా, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఒంగోలులో చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి నివాసం వద్ద, చీరాలనియోజకవర్గ వైసిపి నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశం విజయోత్సవ సభను తలపించింది.వైసిపిఇన్చార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ, ఈనెల 22వ తేదీ నుండి జరగనున్న సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో, చీరాల నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా, అత్యధిక మెజార్టీతో కరణం వెంకటేష్ ని గెలిపించుకోవాలని, వైసీపీ నాయకులందరూ ముక్తకంఠంతో ఆకాంక్షించారు.సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్లు, రాష్ట్ర డైరెక్టర్లు, పార్టీ అధ్య క్షులు, సర్పంచులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు, జేసీఎస్ ఇంచార్జీలు, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి. నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి, ఆప్కాబ్ చైర్ పర్సన్ శ్రీమతి ఝాన్సీ రాణి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం , నూతన భవనాన్ని ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, ఆప్కాబ్ చైర్ పర్సన్ ఝాన్సీ రాణి, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, బ్రహ్మం గారి మఠం మండల జడ్పిటిసి, రామ గోవిందరెడ్డి ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సహకార సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి లు ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, మాట్లాడుతూ బుధవారం రోజున ప్రారంభించిన నూతన భవనం కేవలం మూడు నెలల లోనే నాణ్యతతో అద్భుతంగా కట్టడాలు పూర్తిచేసిన సింగిల్ విండో చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి ని ఎమ్మెల్యే అభినందించారు, రైతులకు అతి తక్కువ వడ్డీతో రుణం ఇస్తున్న బ్యాంకులలో ప్రాథమిక సహకార పరపతి సంఘం లి. ప్రథమ స్థానంలో నిలుస్తుందని బ్రహ్మంగారిమఠం మండలో ప్రజలకు ఉపయోగపడే ఈ సహకార సంఘం భవనాన్ని ఏర్పాటు చేసుకోని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు, రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని ఇలాంటి కీలకమైన రంగానికి ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు, రైతులు ఆర్థికంగా చితికి పోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు, మండల ప్రజలు ఈ సహకార సంఘం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు, అనంతరం ఆప్కాబ్ చైర్ పర్సన్ శ్రీమతి ఝాన్సీ రాణి మాట్లాడుతూ, రైతులు తీసుకున్న లోన్లు సకాలంలో చెల్లిస్తే మరింత ఎక్కువ లోన్లు రైతులు పొందే అవకాశం ఉంటుందని ప్రజలందరూ బ్యాంకు రికవరీకి సహకరించాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో, బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ యం వి సుబ్బారెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ రాజనాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, జోగయ్య,ఎంపీటీసీలు, మరియు సర్పంచులు, నాగిశెట్టిపల్లె సర్పంచ్ అనంతరెడ్డి, దిరసవంచ సర్పంచ్ అమీర్ భాషా, గోడ్లవీడు సర్పంచ్ చెన్న కృష్ణారెడ్డి, జయన్న, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిరు, పవన్ యువత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.



నరసాపురం, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో అంజనాపుత్ర చిరంజీవి, పవన్ కళ్యాణ్ యువసేన ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో ముగ్గులకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు.ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వనితా క్లబ్ సెక్రటరీ బండి స్వర్ణలత, రంగనీడి భరణి, తోట అరుణ, గంటా వెంకటరమణలు వ్యవహరించగా కర్రా నరేష్, చల్లా భాస్కర్, గ్రంధి శ్రీను, నక్కా శ్రీను, పాలంకి గోపాలం, జడ్డు సత్తిబాబులు బహుమతులు అందించారు. కార్యక్రమంలోకోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, చెన్నంశెట్టి నాగు, కర్రా శ్రీను, చల్లా హేమ, పైడికొండల కృష్ణ, కొప్పిరెడ్డి హరి, మద్దుల శ్రీను, కర్రా సూరిబాబు, కేసరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



బ్రహ్మంగారిమఠం జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) :మండలంలోని సోమిరెడ్డిపల్లే గ్రామ పంచాయతీ సర్పంచ్ రామయ్య మంగళవారం అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ బెంగళూరు పట్టణంలోని మృతి చెందారు,సోమిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలో మృతి చెందిన పేద కుటుంబాల అంత్యక్రియలకు 5000 రూ" సహాయం చేస్తూ ఉండేవారు, బుధవారం రామయ్య పార్థివ దేహాన్ని పలువురు సందర్శించారు. అనంతరం వైఎస్ఆర్సిపి మైదుకూరు శాసనసభ్యులు రఘురామిరెడ్డి, వైయస్ఆర్సీపీ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, బి.మఠం మండల జడ్పిటిసి రామ గోవిందరెడ్డి, బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, వైఎస్ఆర్సిపి ఎంపిటీసీలు సర్పంచులు మండల నాయకులు రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించారు, రామయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రెడ్డి అన్నారు, సర్పంచ్ రామయ్య కుటుంబానికి తోడుంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు,

## చంద్రబాబు మండపేట సభ ఏర్పాట్లపై సమీక్ష



నరసాపురం, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 20వ తేదీన రా...కదలి రా మహాసభలో పాల్గొననున్న నేపథ్యంలో భహిరంగ సభ ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై చర్చించేందుకు రాజోలు నియోజక వర్గంలోని మలికిపురంలో తెలుగుదేశం పార్టీ నేతలు నిర్వహించిన సమావేశంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని చంద్రబాబు నాయుడు మహాసభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని చంద్రబాబు మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అగ్నికులక్షత్రియ సాదికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మండల అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు, పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో జిడిపిపి శిక్షణా తరగతులు ప్రారంభం

గుడ్లవల్లేరు ప్రజాపాలన : గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయములో రెండు రోజుల జి.పి.డి.పి. శిక్షణా తరగతులను బుధవారం గౌరవ మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ కొడాలి సురేష్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ గ్రేడ్ – V, గ్రేడ్ –VI కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ దారపు శ్రీనివాస్ గారు మరియు విస్తరణాధి కారి శ్రీ దిలీప్ కుమార్ గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పథం లో నడవడానికి ఈ జి.పి.డి.పి. శిక్షణా తరగతుల వల్ల చాలా ఉపయోగం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా శిక్షణా అధికారి అబ్బదాసరి ధర్మరాజు గారు పాల్గొని శిక్షణ ఇచ్చారు.

## అంగన్వాడీల జగనన్నకు చెబుదాం సంతకాల సేకరణ



గుడ్లవల్లేరు ప్రజాపాలన : అంగన్వాడీల జగనన్నకు చెపుదాం కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా అంగలూరు పంచాయతీ ఆఫీసు వద్ద అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.నక్షత్రం,బి.శివనగలక్ష్మి,ఎన్.తులసి,బి.భవాని, భాగ్యలక్ష్మి,రమాదేవి సంతకాల సేకరణ చేపట్టారు. మండలంలోని 140 అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు 14000 వేలు సంతకాలు రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు సి.ఐ. టి.యు. మండల అధ్యక్షురాలు పిల్లి జయలక్ష్మి, గుడ్లవల్లేరు సెక్టార్ నాయకురాలు అమ్మాజీ, కౌతావరం నాయకురాలు విజయలక్ష్మి, డోకిపర్రు నాయకురాలు వెంకటేశ్వరమ్మ తెలిపారు.

## బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలంలో ఆకస్మిక తనిఖీ



ప్రజాపాలన ప్రతినిధి గోపవరం : కడప జిల్లా గోపవరం మండలంలో ఆకస్మిక అతనికి చేపట్టినమోహన్ రాజ్ బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం కు చెందిన టివి మోహన్ రాజ ఎరువులు, పురుగు మందులు షాప్ ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, నిల్వలు, ఇన్వాయిస్, వే బిల్స్, ఫార్మ్ ఓ, లైసెన్స్ గడువు,బయో మెట్రిక్ ఈ పాస్ మెషీన్, బస్తాలు తూకం మొదలైన అంశాలనూ క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ప్రతి రైతుకు తప్పని సరిగా కొన్న మొత్తానికి బిల్లులు ఇవ్వాలి..నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు మాత్రమే అమ్మాలి.. స్థానిక మార్కెట్ యార్డు లోని వైఎస్సార్ అగ్రి లాబ్ లో నాణ్యత పరీక్ష చేయించుకోవాలి.స్టాక్ బోర్డ్ లో ధరలు తెలియ జేయలి..గడువు తీరిన పురుగు మందులు, గడ్డ కట్టిన పాత ఎరువులు అమ్మరాదు.ప్రతి 15 రోజులకు వొ కసారి నిల్వ వివరాలు వ్యవసాయ అధికారి కి సమర్పించాలి. ఎరువులు అమ్మేటప్పుడు రైతు అడ్రస్ సేకరించి బయోమెట్రిక్ తప్పని సరి.గరిష్ట అమ్మకపు ధర మించకుండా అమ్మాలి.రైతులు బ్యాగ్ లను అనుమానం ఉన్నచో తూకం వేసి చెక్ చేసుకోవచ్చు.రైతులు కొనుగోలు సమయం లో బిల్ తప్పనిసరిగా తీసుకోవాలి.నకిలీ ఏరువులు, పురుగు మందులు అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరి గింది.

## కొత్త వంతెన సమీపంలో యూకో బ్యాంకు మెయిన్ బ్రాంచ్ ప్రారంభం



విజయవాడ: భారతదేశం లో అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటైన యుకో బ్యాంక్ విజయవాడలోని ఏలూరు రోడ్డులోని ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో శ్రీరమణ నిలయంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ విశాలమైన ప్రాంగణంలో ఖాతాదారులు, వినియోగ దారులకు సులభంగా ఉంటుందని, ఈ ప్రధాన శాఖలో కస్టమర్ సేవా విభాగం మరియు సరికొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చామని బ్యాంకు ప్రారంభం సందర్భంగా యుకో బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్.శ్రీకాంత్ తెలిపారు. లెనిన్ సెంటర్ నుండి తమ బ్రాంచ్ కస్టమర్ల సౌలభ్యం కోసం ఈ విశాల ప్రాంగణంలోకి తరలించడం పట్లం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన యుకో బ్యాంక్ హైదరాబాద్ జోన్ డిప్యూటీ జోనల్ హెడ్ మోతీలాల్ మాట్లాడుతూ కస్టమర్ల బ్యాంకింగ్ అవసరాలకనుగుణంగా పూర్తిగా అప్గ్రేడ్ చేసినట్లు చెప్పారు. గుంటూరు మెయిన్ బ్రాంచ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్ పరిమి, ఏపిఎస్సిఎస్ఎల్ మేనేజర్ నాగసుధ, రిటైల్ లోన్ హబ్ చీఫ్ మేనేజర్ మేథావి అతిథులుగా హాజరయ్యారు. అనేకమంది వినియోగదారులు, విశ్రాంత అధికారులు, అన్ని స్థానిక నగర శాఖల సిబ్బంది కొత్త ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 18, జనవరి 2024

# రేపటి ఎన్నికలు 'సీమ'కు కీలకం!

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర జల వివాదాలు సామరస్యంగా పరిష్కారం జరిగితే తప్ప రాయలసీమకు చెందిన కీలకమైన సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం లభించదు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం జరగాలన్నా గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మింపబడాలన్నా తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలి. సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి రెండు రాష్ట్రాలు ప్రతిపాదన చేస్తే కేంద్ర జల సంఘం అడ్డు చెప్పే అవకాశం ఉండదు. అలుగు నిర్మాణం ద్వారా నిల్వ ఉండే నీళ్లు రెండు రాష్ట్రాలు నీటి ఎద్దడి రోజుల్లో వాడుకోవచ్చనే భావనకు తెలంగాణ ప్రభుత్వం రావాలి. గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణంతో తెలంగాణ భూభాగంలో వచ్చే ముంపు ప్రాంతం ఇచ్చేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలి. ఇవన్నీ సజావుగా జరగాలంటే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య స్నేహ సంబంధాలు వుండి ఇచ్చి పుచ్చుకొనే విధంగా ఒప్పందం జరగాలి. ట్రిబ్యునల్స్ కోర్టులు ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణ జలాల వాటాపై అనుకూలంగా తీర్పులు ఇచ్చినా తెలంగాణ ప్రభుత్వం అంగీకరించనిదే రాయలసీమకు చెందిన కీలకమైన ప్రాజెక్టుల నిర్మాణం జరిగే అవకాశమే లేదు. క్షేత్రస్థాయి పరిస్థితి ఒక రకంగా వుంటే కొందరు రాయలసీమ పరిరక్షణ కోసం తపించేవారు కోస్తా జిల్లాల వారిపై అక్కసు వెళ్ళగక్కడం లేదా ప్రత్యేక రాయలసీమతో పరిష్కారమౌతుందని భావించడమే నేటి విషాదం. ఉమ్మడి రాష్ట్రం నాటి పరిస్థితులు వేరు. రాష్ట్ర విభజన తర్వాత పైగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిస్థితులు వేర్వేరని భావించడం లేదు. గత అయిదేళ్లుగా జగన్మోహన్ రెడ్డి కేసీఆర్‌తో సఖ్యతగా వున్నా ముఖ్యమంత్రి స్థాయిలో ఎప్పుడూ సీమకు చెందిన వివాదాస్పద ప్రాజెక్టుల గురించి చర్చలు జరపలేదు. కేసీఆర్‌తో సన్నిహితంగా వుంటూ ఇరువురు అలాయ్ బలాయ్ ఆడినా తనకు రాజకీయ జన్మ ఇచ్చి పైగా 2019 ఎన్నికల్లో అఖండ విజయం చేకూర్చిన రాయలసీమ వాసుల కన్నీరు తుడిచేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడలేదు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో లేకపోవడంతో సువర్ణావకాశం చేజారి పోయింది. టీడీపీ ప్రభుత్వ అయిదేళ్ల కాలంలో కేసీఆర్ చంద్రబాబు నాయుడు మధ్య ఉప్పు నిప్పుగా వున్నందున రాయలసీమ వివాదాస్పద ప్రాజెక్టుల అంశం ముందుకు సాగలేదు. 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్, చంద్రబాబు నాయుడు మధ్య వాడిగా వేడిగా చర్చలు జరిగాయి. తుదకు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూడా సాధించిందేమీ లేకపోయింది. కాని రెండవ మారు జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ జగన్మోహన్ రెడ్డి ఎంతో సామరస్యంగా వ్యవహరించారు. అయితే అంతిమంగా జరిగిందేమంటే రాయలసీమకే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం వాటిల్లే విధంగా కొత్త ట్రిబ్యునల్ నియామకంపై చర్చల సమయంలో జగన్మోహన్ రెడ్డి అడ్డు చెప్పలేదు. తత్ఫలితంగా కొత్త ట్రిబ్యునల్ నియమింపబడి నేడు సరిదిద్దలేని నష్టం వాటిల్లింది. ప్రధానంగా రాయలసీమకు అపార నష్టం వాటిల్లనుంది. ఈ అంశంపై సీమ వాసులు మొత్తుకొంటున్నా ఆలకించే దిక్కులేకుండా పోయింది. కనీసం ట్రిబ్యునల్ నియామకంపై సుప్రీంకోర్టులో వేసిన కేసు త్వరగా విచారణకు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు లేవు. అందరూ ఎన్నికల హడావుడిలో పడ్డారు. గమనార్హమైన అంశమేమంటే ప్రస్తుతం నియమింపబడిన ట్రిబ్యునల్ రేపు మార్చి లోపు తీర్పు వెలువరించవలసి వుంది. కేసీఆర్ తొలి నుండి వ్యూహాత్మకంగా పావులు కదిపారు. 2019 ఎన్నికల్లో తిరిగి చంద్రబాబు నాయుడు అధికారంలోనికి వస్తే ప్రధానంగా అంతర్ రాష్ట్ర జల వివాదాల్లో తను ఇబ్బందులు ఎదుర్కోవలసి వుంటుందని 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి విజయానికి అన్ని విధాలా సాయపడ్డారు. ఫలితంగా గోదావరి కృష్ణ జలాల వివాదంలో ఎంతో కొంత లబ్ధి పొందారు. ఆంధ్రప్రదేశ్ మాత్రం తీవ్రంగా నష్ట పోయింది. మరోవేపు రాయలసీమలో 51 శాసనసభ స్థానాలుంటే 49 మందిని గెలిపించి జగన్మోహన్ రెడ్డికి ఏకపక్షంగా అఖండ విజయం చేకూర్చారు. ఇందుకు భిన్నంగా జరిగి వుంటే జగన్మోహన్ రెడ్డి జాగ్రత్తగా వుండేవారేమో. ఇప్పుడు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు నేడు రాయలసీమలో తటస్థ వర్గాలే కాకుండా జగన్మోహన్ రెడ్డిని భుజాలపై ఎక్కించుకు తిరిగిన వారు కూడా వగస్తున్నారు. మోసపోయామని మధనపడుతున్నారు. ఇంత అపకారం జరిగినా రాయలసీమలో అసంతృప్తి వెల్లువెత్తుతున్నా జగన్మోహన్ రెడ్డి మాత్రం రాయలసీమలో బలీయంగా వున్న తన సామాజిక వర్గంపై అన్ని ఆశలు పెట్టుకొని ధీమాతో వున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులు భిన్నంగా వున్నాయి. రాయలసీమలో ఇతర ప్రాంతాలు అటుంచి తన స్వంత జిల్లాలో కూడా జగన్మోహన్ రెడ్డి పరదాల మాటున పర్యటనలు సాగిస్తుండగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సభలకు నేల ఈనిందా అన్నట్లు జనం వెల్లువెత్తుతున్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా వుంటాయో ఏమో గాని తిరిగి జగన్మోహన్ రెడ్డి అధికారంలోనికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పూర్వ రంగంలో రాయలసీమ శాశ్వతంగా ఎడారి కాక తప్పదు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చింది. తనకు ప్రియమైన నేత కేసీఆర్ ఓడిపోవడాన్ని జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేకున్నారు. కనీసం ముమ్మందు రెండు రాష్ట్రాల మధ్య సఖ్యతకు నాందిగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రభుత్వాల స్థాయిలోనైనా తత్సంబంధాలు కొనసాగించి వుండాలి. పైగా తమను ఓడించేందుకు అన్ని విధాలా జగన్మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేశారని రేవంత్ రెడ్డి బహిరంగానే వెల్లడించడం కొసమెరుపు. ఈ అంశంలో వైసీపీ నేత ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన వ్యాఖ్య పుండుపై కారం రాసినట్లుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాలు ఏమైనా విరిగిందా జగన్మోహన్ రెడ్డి వెళ్లి పలకరించడానికి అని అభ్యంతరకరమైన కామెంట్ చేశారు. ముమ్మందు తాము అధికారంలోకి వస్తే రాయలసీమ వివాదాస్పద ప్రాజెక్టులు ఎలా గట్టెక్కుతాయనే భావన జగన్మోహన్ రెడ్డిలో లేక పోయింది. జగన్మోహన్ రెడ్డి అనుమతి లేనిదే కొడాలి నాని అట్టి కామెంట్ చేసి వుండరు. పైగా కేసీఆర్ ఎన్నికల్లో అనుకూలత పొందేందుకు అనువుగా పోలింగ్ ముందు రోజు సాగర్ పైకి పోలీసు బలగాలను పంపడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది.


సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# కార్మిక సమ్మెలు లెనిన్ బోధనలు

''కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి''

**ప్రపంచమనే కావ్యానికి ప్రతిపదార్థం లెనిన్:** బతుకనే చిక్కు సమస్యకి పరిష్కారం లెనిన్ మార్క్సిజం అనేది ఒకరిద్దరి మేధో సిద్ధాంతం కాదు, అది కార్మికవర్గ విముక్తి మార్గం. శ్రమజీవే సమస్త సంపదకు సృష్టికర్త. కార్మికుల శారీరక, మానసిక శ్రమలే సమాజ పురోగతికి రథచక్రాలు. అంతటి ఉన్నతోన్నతమైన కార్మికులు ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం లాంటి సకల అసమాన రుగ్మతల బారినుండి తనను తాను, తన చుట్టూ ఉన్న సకల జనావళిని విముక్తి చేసి సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం నేటి చారిత్రక కర్తవ్యం అని మార్క్స్, ఎంగెల్స్ శాస్త్రీయంగా సిద్ధాంతీకరించారు. వారు అందించిన మార్క్సిజం అనే వజ్రాయుధాన్ని చేపట్టి వర్గపోరాటమనే కదనరంగమందు అమానవీయమైన, నీతిబాహ్యమైన, లజ్జాకరమైన పెట్టుబడిదారీ వ్యవస్థను దునుమాడి ప్రపంచంలో మొట్ట మొదటిసారి రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని సాధించపచేసిన చిరస్మరణీయుడు లెనిన్. ఆయన అస్తమించి ఈ నెల 21 నాటికి వంద సంవత్సరాలు అవుతుంది. వంద సంవత్సరాల్లో సమాజం ఎంతగానో పురోగమించింది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో, ఉత్పత్తి విధానంలో అద్భుతమైన ఆవిష్కరణలు జరిగాయి, జరుగుతున్నాయి. దీని ఫలితంగా సంపద పెద్దఎత్తున సృష్టించబడుతుంది. అయితే లెనిన్ జీవించిన నాటి కంటే నేడు అతి కొద్ది మంది దగ్గరే లక్షల కోట్లు పోగుబడుతుంటే, అత్యధిక మంది దారిద్ర్యం, పేదరికం లాంటి సర్వకష్టాలతో కునారిల్లుతున్నారు. ఈ స్థితి నుండి సమాజాన్ని సమూలంగా మార్చకుండా అత్యధికుల వేదనలు, రోదనలు, బాధలు, కన్నీళ్లు నిర్మూలించడం సాధ్యం కాదు. ఇందుకు లెనిన్ బోధనల నుండి ముఖ్యంగా కార్మిక సమ్మెలు, వాటి ప్రాధాన్యతల గురించి ఆయన ఏం చేయాలని చెప్పాడో విస్తృతంగా అధ్యయనం చేయాలి. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న సమ్మెల నేపథ్యంలో ఇది మరింత అవసరం. అందుకు లెనిన్ శత వర్ధంతి సరైన సమయం. సమ్మెలు వాటి ప్రాధాన్యతల గురించి లెనిన్ అనేక సందర్భాల్లో వ్యాసాలు, కరపత్రాలు ప్రచురించారు. అందులో 1899లో 'సమ్మెలపై వైఖరి', 1901లో 'ఏం చేయాలి?', 1912లో 'ఆర్థిక, రాజకీయ సమ్మెల' గురించి రాసిన వ్యాసాలను నేటి నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి అధ్యయనం చేయడం, ఆచరించడం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి.

**సమ్మెలు ఎందుకు జరుగుతాయి ?:** పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం కార్మికవర్గ సమ్మెలు అనివార్యం అని లెనిన్ చెప్పాడు. ఎందుకంటే ఈ వ్యవస్థలో ఆస్తి అని చెప్పబడే భూమి, యంత్రాలు, పెట్టుబడి కొద్దిమంది దగ్గరే ఉంటాయి. ''భూ యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను నియమించుకుంటారు. వారు మార్కెట్‌లో అమ్మడానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయిస్తారు. యజమానులు, కార్మికులకు, వారి కుటుంబాలు కనీస జీవనాన్ని గడపడానికి సరిపడ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు. అయితే కార్మికుడు తనకు ఇచ్చిన వేతనానికి మించి ఉత్పత్తి చేసే ప్రతిదీ ఫ్యాక్టరీ యజమానికి లాభంగా మారి అతని జేబులోకి వెళుతుంది. అత్యధికమంది ప్రజలు ఇతరులకు కూలి పని చేస్తారు. వారు తమ కోసం పని చేయరు. వేతనాల కోసం, యజమానుల కోసం పని చేస్తారు. యజమానులు ఎల్లప్పుడూ వేతనాలను తగ్గించాలని లేదా పెంచకుండా ఉండాలని చూస్తారు. కార్మికులకు ఎంత తక్కువ ఇస్తే, వారికి అంత ఎక్కువ లాభం చేకూరుతుంది. కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి, బిచ్చగాళ్ళుగా మారకుండా ఉండటానికి సాధ్యమైనంత ఎక్కువ వేతనం పొందడానికి ప్రయత్నిస్తారు. అందువల్ల, వేతనాలపై యజమానులు, కార్మికుల మధ్య నిరంతర పోరాటం జరుగుతూ వుంటుంది'' అన్నాడు. పెరుగుతున్న ధరలు, పేదలకు దూరమవుతున్న ప్రభుత్వ సేవలు ఇప్పుడు పొందుతున్న వేతనాలను కూడా నిజవేతనాలుగా ఉంచవు. వేతనాల పెంపుదల పోరాటం పడిపోతున్న నిజవేతనాలను కాపాడుకోవడానికి, పెరుగుతున్న ధరల భారాలను తట్టుకోవడానికి కార్మికవర్గాన్ని అనివార్యంగా సమ్మెలకు, పోరాటాలకు సిద్ధంచేస్తుంది. ''1930 నాటి మహా మాంద్యం కారణంగా ఏర్పడిన ఆర్థిక వినాశనాన్ని పరిష్కరించడానికి, పెట్టుబడిదారీ విధానాన్ని రక్షించే ప్రధాన లక్ష్యంతో సంక్షేమ రాజ్యం అనే కీన్స్ సిద్ధాంతం ఉద్భవించింది''. సమ్మె పోరాటాలు వర్గ పోరాటాలుగా మారకుండా, తమ ఉనికిని ప్రశ్నార్థకం చేయకుండా ఉండడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు కార్మికులకు సమ్మె హక్కును ఇవ్వాల్సి వచ్చింది. అయితే సరళీకరణ విధానాల నేపథ్యంలో ఈ హక్కును కాలరాయడానికి ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలన్నీ ప్రయత్నిస్తున్నాయి. ''అయితే ఒక్క కార్మికుడు ఒంటరిగా పోరాటం చేయడం సాధ్యమేనా? శ్రామిక ప్రజల సంఖ్య పెరుగుతోంది: రైతులు నాశనం చేయబడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణం లేదా ఫ్యాక్టరీల వద్దకు చేరిపోతున్నారు. భూస్వాములు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు కార్మికుల ఉపాధిని దోచుకునే యంత్రాలను ప్రవేశపెడతాయి. నగరాలలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. యజమానికి వ్యతిరేకంగా కార్మికుడు స్వయంగా పోరాడటం అసాధ్యం. కార్మికుడు వేతనాలు పెంచమని కోరితే లేదా వేతన కోతను అంగీకరించకపోతే వీరిని బయటకు పంపి




అంతకంటే తక్కువ వేతనాలకు పని చేయడానికి ఆకలితో గేట్ల వద్ద అనేక మంది ఉంటారు'' నిరుద్యోగాన్ని సృష్టించిన పాలకులే ఆ నిరుద్యోగ భూతాన్ని చూపి ఉపాధి పొందుతున్న కార్మికుల వేతనాలు పెంచకుండా అడ్డుకుంటారు. 125 ఏళ్ళ క్రితం లెనిన్ చెప్పిన మాటలు ఎంత అక్షర సత్యమో నేడు ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె సజీవ సాక్ష్యం. ''పెట్టుబడిదారీ విధానంలో కార్మికులు ప్రతిఘటనను ప్రదర్శించలేనప్పుడు లేదా యజమానుల ఏకపక్ష చర్యలను అడ్డుకోలేనప్పుడు శ్రామిక ప్రజలపై భయంకరమైన అణచివేత కొనసాగుతుంది'' అని హెచ్చరించాడు.

**సమ్మెల ప్రాముఖ్యత వాటి అణచివేత చర్యలు:** కుల, మత, ప్రాంతీయ, భాషాభేదాల కంటే తమ ఐక్యతే తమకు రక్ష అని గుర్తించడం సంఘ చైతన్యం. ఈ చైతన్యం చేసే పోరాటాలు, సమ్మెల ద్వారా వర్గ చైతన్యం వస్తుందని ఇలా వివరించారు. ''కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి'' అన్నాడు. ''సమ్మెలు పెట్టుబడిదారులలో ఎల్లప్పుడూ భయాన్ని కలిగిస్తాయి. ఎందుకంటే అవి వారి ఆధిపత్యాన్ని అణగదొక్కుతాయి''. అందువల్ల సమ్మెలను విచ్ఛిన్నం చేయడానికి తమ చేతుల్లోని సర్వ ఆయుధాలను వాడతారు. అధికారుల ద్వారా, పాలకపక్ష ప్రతినిధుల ద్వారా, పోలీసుల ద్వారా సామ, దాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తారు. మీడియా, సోషల్ మీడియాను ఉపయోగించి సమ్మె చేస్తున్న కార్మికులపై, వారిని బలపరుస్తున్న కార్మికవర్గ పార్టీలపై దుష్ప్రచారాలు, అబద్ధపు కట్టుకథలు, నిందారోపణలు చేస్తారు. ఇందుకు తాజా ఉదాహరణలు మన రాష్ట్రంలో జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ ఆందోళనలు, మున్సిపల్, ఎస్ఎస్ఏ, అంగన్‌వాడీ కార్మికుల సమ్మెల సందర్భంగా జరుగుతున్న సంఘటనలు.

**సమ్మెలు వర్గ చైతన్యం:** కార్మికులు తమ వర్గ చైతన్యాన్ని వేగంగా పెంచుకోవడానికి సమ్మెలు ఎలా తోడ్పడతాయంటే ''ప్రతి సమ్మె కార్మికులకు వారి స్థితి నిరాశాజనకంగా లేదని, వారు ఒంటరిగా లేరని గుర్తుచేస్తుంది. సమ్మెలు, సమ్మె చేస్తున్న వారిపైనే కాకుండా వారి పొరుగున ఉన్న కార్మికులపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతాయి. సాధారణ, శాంతియుత సమయాల్లో కార్మికులు తన పనిని గొణుగుడు లేకుండా చేస్తారు. యజమానికి విరుద్ధంగా ఉండరు. సమ్మెల సమయంలో తమ డిమాండ్లను బిగ్గరగా చెబుతారు. తన వేతనాల గురించి మాత్రమే ఆలోచించరు. తన సభ్యులందరి గురించి ఆలోచిస్తారు.'' అంతేకాదు ''సమ్మె కార్మికులకు యజమానుల బలం ఏమిటో, కార్మికుల బలం ఏమిటో అనుభవం నుండి బోధిస్తుంది. ఇది వారి స్వంత యజమాని గురించి మాత్రమే ఆలోచించ కూడదని ప్రభుత్వ యంత్రాంగం గురించి ఆలోచించేటట్లు చేస్తుంది. వేతనాలలో పెరుగుదలను ఇవ్వడానికి నిరాకరించినప్పుడు కార్మికులు ప్రతిఘటిస్తే, ఆ వేలాది మందిని విధుల నుండి బయటకు నెట్టేందుకు కూడా యాజమాన్యం, ప్రభుత్వాలు ప్రయత్నిస్తాయి. పెట్టుబడిదారీ వర్గం మొత్తం కార్మికవర్గానికి శత్రువు అని, తమ ఐక్య కార్యాచరణపై మాత్రమే ఆధారపడాలని కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు .సమ్మె వర్గ పోరాట పాఠశాల'' లాంటిదని లెనిన్ బోధించారు. నేటి సమ్మెల అనుభవం ఇదే విషయాన్ని మరింతగా రుజువు చేస్తున్నది. ''కార్మికులు తగినంత వర్గ స్పృహతో ఉన్నచోట మాత్రమే సమ్మెలు విజయవంతం అవుతాయి. సమ్మెకు అనుకూలమైన క్షణాన్ని ఎంచుకోగలుగుతారు'' అన్నాడు. లెనిన్ యొక్క పై బోధనల నుండి మనం నేర్చుకోవలసిన గొప్ప పాఠం సమ్మెలో కార్మికులను సమీకరించడానికి సన్నాహక ప్రచారాలు, వర్గ స్పృహ, దృఢ నిశ్చయం, దృఢ సంకల్పాన్ని కలిగించడం ఒక ముఖ్యమైన వర్గ కర్తవ్యమని గుర్తించడం. సమ్మెను అణచివేయాలని చూస్తున్న యాజమాన్యాలు, ప్రభుత్వాల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు కొనసాగించాలి. సమ్మె చేస్తున్న కార్మికులకు వర్గ స్పృహతో ఆయుధాలు కల్పించకుండా, దీర్ఘకాలిక లక్ష్యమే కాదు, స్వల్పకాలిక లక్ష్యాలను కూడా సాధించే పోరాటాన్ని కార్మిక ఉద్యమం ముందుకు తీసుకెళ్లలేదు, ఈ వర్గ చైతన్యం బయటి నుండి కల్పించాలి. అందుకు కార్మికవర్గ పార్టీ తన యావత్ శక్తిని కేంద్రీకరించాలి. ప్రపంచీకరణ విధానాల నేపథ్యంలో దోపిడి తీవ్రత మరింతగా పెరిగిపోతుంది. కార్మికుల హక్కులను కాపాడడం, వేతనాలు, సౌకర్యాలు కల్పించడంలో పెట్టుబడిదారులకు ఆదర్శ యజమానిగా ఉండాల్సిన ప్రభుత్వాలే కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి. సమ్మె హక్కును హరించివేయడం లేదా సమ్మె డిమాండ్లను అంగీకరించకుండా కార్మిక ఉమ్మడి బలాన్ని అణచివేయడం ఈ విధానాల సారం. అందుకు ప్రతిగా విశాల కార్మిక, కర్షక పోరాటాలు అనివార్యం. వాటిని సమర్థవంతంగా నిర్వహించడమే లెనిన్‌కు మనం అర్పించే నిజమైన నివాళి.

## చకోర పక్షులు

నిరుద్యోగుల చిరు జీవితాలు
నిరంతరం రగిలే వేదనాగ్నులు !
ఉపాధి వెన్నెల కోసం ఆకాశం లోకి
ఆశగా ఎదురు చూసే చకోర పక్షులు..!
ఏళ్ల తరబడి ఉద్యోగాలు దొరకక
ఉదర పోషణార్థం ఉన్న ఊర్లు విడిచి
వలస పోతున్నారు కలతల కూలీలై..!?
ఉన్నత చదువు పూర్తి కాగానే
డిగ్రీ పట్టాలు చేతికి అందగానే
విద్యార్థులు నిరుద్యోగులుగా మారి
చిరుద్యోగాలు కోసం వెతుకులాట ..!
కంపెనీలు చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా
పోటీ పరీక్షలను కష్టపడి తెగ రాసినా
ఉద్యోగ యోగం వారిని వరించక
నిర్వేదంతో బతుకుతున్న నిర్భాగ్యులెందరో..?
పాలకులు ప్రతి ఏటా ప్రకటిస్తామన్న
జాబ్ కాలెండర్ ప్రకటనకు జవాబుదారీ
లేదు..?
రాష్టాలలో పారిశ్రామికీకరణ విస్తరణ
మృగ్యం ..?
హోదా లేదా రికమండేషన్ వుంటే తప్ప
జాబ్ జవరాలు జాడ తెలియని పరిస్థితి..!?
స్వర్ణ భారతంలో ఏటేటా చదువుకుని
నిరుద్యోగుల శాతం నిలువెత్తుగా
పెరుగుతున్నది..!
ఏలికల కున్న రెండు నాలుకల విధానాల వల్ల
ప్రభుత్వ సంస్థలు పర్మినెంట్‌గా మూత
పడుతుంటే
నిరుద్యోగులు అనునిత్యం పెరుగుతూ
భారతమ్మకు పెను భారంగా మారారు..!?
ఇదేనా..మన నవయుగ భారతం..?
ఇంతేనా..నిరుద్యోగుల జీవితాలు..!?
వారి విలువైన చదువులు చివరికి
చట్టుబండలేనా..?



## శ్రీరాములవారి జండాలు పంపిణీ చేసిన కరాలపాటి ఆదినారాయణ అండ్ సన్స్



కారంపూడి జనవరి17 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణము లో నీ గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కరాలపాటి నారాయణ అండ్ సన్స్ వారి సహకారంతో అయోధ్య శ్రీరాములు వారి ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ప్రతి ఇంటింటికి జెండాలు కట్టాలని ఉద్దేశంతో జండాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరాలపాటి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సోదరులు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బస్టర్ గా టీడీపీ, జనసేన ఫస్ట్ యాడ్..

కాకినాడ,జనవరి17 ప్రజాపాలనప్రతినిధి :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హడావుడి మొదలైంది. ఫిబ్రవరిలో లోక్‌సభ ఎన్నికల తోపాటు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో అధికార వైసీపీ సర్కార్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏపీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నాయి. ప్రధాని మోదీ ఏపీలో నిర్మించిన అకాడమీ ఆఫ్ నేషనల్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్‌ను జనవరి 16న ప్రధాని మోదీ ప్రారంభించను న్నారు. జనవరి 19 ఏపీలో నిర్మించిన భారీ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇక ఏపీ సర్కార్.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే వివిధ సంక్షేమ పథకాలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు ఇస్తోంది. వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళుతున్న జగన్.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇక వైసీపీ ముక్త ఏపీ లక్ష్యంగా వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. ఈమేరకు సీట్ల పంపకాలపైనా చర్చలు జరుపుతున్నారు ఇరు పార్టీల అధినేతలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు. జనసేన 40 సీట్లలో పోటీ చేయాలని భావిస్తోంది. ఈమేరకు ఇటీవల చంద్రబాబు ? పవన్ కళ్యాణ్ భేటీ అయి చర్చించారు కూడా. అంతకు ముందు ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనకు సమావేశమయ్యారు. ఎన్నికలకు అధికార వైసీపీ ఇచ్చే హామీలకు ధీటుగా టీడీపీ జనసేన రెడీ అవుతున్నాయి. ప్రధానంగా టీడీపీ ఆరు గ్యారంటీలు, జనసేన ఆరు హామీలపై చర్చించారు. 12 అంశాలను ఉమ్మడి మేనిఫెస్టోలో చేర్చే అవకాశం ఉంది.ఇక వచ్చే ఎన్నికల కోసం దాదాపు నెల రోజులుగా వైసీపీ క్యాంపెయిన్ చేస్తోంది. సీఎం జగన్ సభలు నిర్వహిస్తుండగా, ఎమ్మెల్యేలు, మంత్రులు పాదయాత్రలు, బస్సు యాత్రలతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇక ప్రచారంలో మరో కీలక అంశం మీడియా ప్రభావం. దీంతో వైసీపీ ఐదేళ్లలో అమలు చేసిన పథకాలపై టీవీలు, పేపర్లకు ప్రకటనలు ఇవ్వడం ప్రారంభించింది. దీంతో టీడీపీ జనసేన కూడా క్యాంపెయిన్ కు సిద్ధమయ్యాయి. ఈమేరకు సభలు, కదలి రండి పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నాయి. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా తోపాటు, సోషల్ మీడియాను కూడా క్యాంపెయిన్‌కు వీలైనంత ఎక్కువగా వాడుకోవాలని భావిస్తున్నారు.వైసీపీ పథకాలపై ఇస్తున్న ప్రకటనలకు దీటుగా టీడీపీ జనసేన ఒక ప్రకటన రూపొందించింది. తొలి ప్రకటనే బ్లాక్‌బస్టర్ లెవల్‌లో ఉందన్న చర్చ జరుగుతోంది. నిమిషం 30 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో ప్రభుత్వ మూడు వైఫల్యాలను ప్రధానంగా చూపించారు. దుబాయ్ నుంచి ఏపీకి వచ్చిన ఓ మహిళ.. ఆటోలో సొంత గ్రామానికి వస్తున్నట్లు వీడియో తీశారు. ఆటోలో వస్తున్న ఆమె రోడ్ల దుస్థితిని తెలిపేలా నడుము విరిగిందిరా బాబు అంటూ చెప్పడం ద్వారా రోడ్ల పరిస్థితిని తెలిపింది. ఇక బంధువు ఇంట్లోకి వెళ్తూ.. బంధువు భర్త మంచాన పడి ఉండడాన్ని చూసి ఏమైందని అడగ్గా..

మద్యం తాగి ఇలా అయ్యాడని బంధువు చెబుతుంది. మద్య నిషేధం అన్నారు కదా అని అడగ్గా పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే మందును ఆపడం.. నాటు సారాకు స్టిక్కర్లు వేసుకుని అమ్మడమే నిషేధం అంటే అని చెప్పడం ద్వారా మద్య నిషేధం లేదని చెప్పడంతోపాటు కల్తీ మద్యం అమ్ముతున్నారన్న విషయాలను ఈ ప్రకటనలో చూపించారు. ఒక్క దెబ్బకు మూడు పిట్టలు అన్నట్లుగా..

# జోరుగా... ప్రచారం..

గుంటూరు, జనవరి 17, ప్రజాపాలన ప్రతినిధి :ఏపీలో రాజకీయ పార్టీల ప్రచారం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఇండోర్ – అవుట్ డోర్ ప్రచారంలో రెండు కీలక పార్టీలు వ్యూహాత్మకంగా దంచి కొడుతున్నాయి. ఎన్నికలకు మరో మూడు నెలలు గడువు ఉండగానే.. ప్రచార పర్వాన్ని దాదాపు ప్రారంభించేశాయి. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రధాన ప్రతిపక్షం టీడీపీ అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భారీ ఎత్తున 'రా.. కదలిరా!' పేరుతో బహిరంగ సభలు పెడుతున్నారు. ఏ అవకాశం వచ్చినా.. ఆయన దూసుకుపోతున్నారు. తాజాగా.. 'ఏపీ వెలగాలి–కీడు తొలగాలి' కార్యక్రమాన్ని భోగిని పురస్కరించుకుని చేపట్టారు. ఇక, రా.. కదలిరా..! యాత్రలు వచ్చే రోజుల్లో మరింత ముమ్మరం కానున్నాయి.ప్రధాన ప్రతిపక్షం టీడీపీ 'ఔట్ డోర్' ఎన్నికల ప్రచారాన్ని దాదాపు ప్రారంభించేసింది. తద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి.. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపు గుర్రం ఎక్కించాలనేది పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇక, అధికార పార్టీ వైసీపీ విషయానికి వస్తే.. ఈ పార్టీ ఇంకా బహిరంగ సభల? ప్లాన్ చేయలేదు. ప్రస్తుతం టికెట్ల కేటాయింపు.. మార్పులు, చేర్పుల దిశగా వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారు. అయితే సమయం వృధా చేసుకోకూడదని భావించిన వైసీపీ ఇన్‌డోర్ ప్రచారంలో దూసుకుపోతోందియూట్యూబ్ రీల్స్ నుంచి.. యూట్యూబ్ యాడ్స్ సహా.. డిజిటల్ ప్రచారాన్ని ఇప్పటికే వైసీపీ ప్రారంభించింది. యూట్యూబ్‌లో ఏ కార్యక్రమాన్ని చూసినా... వైసీపీ ప్రభుత్వ యాడ్స్ వచ్చేస్తున్నాయి. సీఎం జగన్ గత నాలుగేళ్లలో ఏం చేశారో.. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో.. నాడు–నేడు, అమ్మ ఒడి, చేదోడు, రైతు భరసా ఇలా.. ప్రచారాన్ని దంచికొడుతున్నారు. యూట్యూబ్ రీల్స్ అయితే లెక్కేలేదు. అదేవిధంగా సోషల్ మీడియాలోనూ వైసీపీ ప్రచారం చేస్తోంది. అంటే ఈ టీమ్ 'ఇన్‌డోర్' ప్రచారంలో ముందుందన్నమాట. అటు టీడీపీ ఔట్ డోర్ ప్రచారాన్ని, ఇటు వైసీపీ ఇన్‌డోర్ ప్రచారాన్ని రాబోయే రోజుల్లో మరింత విస్తృతం చేయనున్నాయనేది ఖాయంగా కనిపిస్తోంది. దీంతో ఎన్నికలకు రెండు మాసాల ముందుగానే.. టీడీపీ–వైసీపీలు ప్రచారంలో దూకుడు పెంచాయన్నది స్పష్టమైంది. మరోవైపు టీడీపీ సోషల్ మీడియా పాటల రూపకల్పన, పథకాలు, మినీ మేనిఫెస్టోపై వీడియోల రూపకల్పనలో బిజీబిజీగా ఉన్నట్టు సమాచారం. ఒక అగ్రదర్శకుడు వీటికి ప్లాన్ చేస్తున్నట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికలకు ముందు కూడా.. టాలీవుడ్ డైరెక్టర్ బోయపాటి శ్రీను టీడీపీకి ప్రచార వీడియోలు రూపొందించారు. ఇప్పుడు ఆయనతోపాటు మరో అగ్రదర్శకుడు కూడా తోడైనట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో మరికొద్ది రోజుల్లోనే టీడీపీ కూడా ఇన్‌డోర్ ప్రచారాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. మరోవైపు, అధికార పార్టీ వైసీపీ వచ్చే నెల రెండో వారం నుంచి బహిరంగ సభలకు ప్లాన్ చేస్తోంది. ఇతమిత్థంగా ఈ రెండు పార్టీల మధ్యే ప్రచార హోరు తీవ్రతరం కానుందని స్పష్టంగా తెలుస్తోంది. ఇక, బ్యానర్లు, ఫ్లెక్సీలు, ప్రధాన మీడియా ఛానళ్లలో ప్రచారం కూడా త్వరలోనే ప్రారంభించనున్నారు. దీంతో ఎన్నికలకు రెండు, మూడు నెలల ముందే.. ఏపీలో ప్రచార వేడి పెరిగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలో 563 రోజులుగా పేదవారికి ఆకలి తీర్చే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ ను మాజీ ఎమ్మెల్యే తాతయ్య ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు అదే క్రమం లో బుధవారం కూడా అన్న క్యాంటీన్ కొనసాగించి ప లువురు పేదలకు అన్నదానాన్ని చేశారు ఈ సందర్భం గా తాతయ్య మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడ మే తెలుగుదేశం పార్టీ చేయమని ఉద్దేశం అని ఆశయ మని ఆయన అన్నారు బుధవారం అన్నదాన కార్యక్ర మంలో ఆయన పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారుబుధ వారం 13 వ వార్డు నల్లాని విశ్వనాధరావు భార్య న ల్లా ని స్వరాజ్యలక్ష్మి పేరున వారి కుమారులు నల్లని గోపికృష్ణనల్లాని వెంకటరమణల వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు.ఈ కా ర్యక్రమంలో పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, మార్తి అచ్చయ్య,సూరా సతీష్, కాటగాని స్వామి,కుంభ కో టి,సర్వేపల్లి శ్రీనివాస్ శ్రీనివాసరావు, వేట వెంకయ్య ,మెకానిక్ సత్య తదితరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణ నిబద్ధత కలిగిన వ్యక్తి ఎస్.ఎం రబ్బాని

**మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ**



నందిగామ, ప్రజా పాలన ప్రతినిధి: వైసిపి పార్టీ పట్టణ మైనారిటీ సెల్ అధ్య క్షులు ఎస్.ఎం రబ్బాని ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన సందర్భంగా మాజీ శాసనస భ్యురాలు తం గిరాల సౌమ్య పార్టీ కం దువా కప్పి పార్టీలో కి సాదరంగా ఆహ్వా నించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూరబ్బాని క్ర మశిక్షణ,నిబద్ధత కలిగిన వ్య క్తిఅన్నారువైసిపి పార్టీ విధివిధానాలు,వారు అవలం బించే ప్రజా వ్యతిరేక విధానాలను చూసి సహించలేక ఆ పార్టీని వీడి ఈ రోజు తెలుగుదేశం పార్టీలోకి విచ్చే సిన సందర్భంగా ఆయనను తెలుగుదేశం పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారురానున్న ఎ న్నికలలో వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజానీకం ఇంటికి పం పించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బాబు ఈ రా ష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల జీవి తాలు బాగుపడతాయన్నారు ఈ కార్యక్రమంలో పలు వురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పా ల్గొన్నారు

# యర్రంశెట్టి ఫణికి కొవ్వలి పరామర్శ



నరసాపురం, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న ప్రముఖ న్యాయవాది యర్ర ంశెట్టి ఫణిని ఆయన నివాసంలో బుధవారం నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా కొవ్వలి రామ్మోహన్ నాయుడు యర్రంశెట్టి ఫణి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు వెంట సంకు భాస్కర నాయుడు, గుగ్గిలపు సూర్యనారాయణ, యర్రంశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.























**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# కిల్లర్ కైట్స్...

ప్రజాపాలనప్రతినిధి :సాధారణంగా మనం వాడే దారం కాటన్ తో తయారవుతోంది. మన పనులను బట్టి దారాన్ని వాడుతూ ఉంటాం.. చివరికి ఆకాశాన్ని అంటే విధంగా ఎగరవేసే గాలిపటాల విషయంలోనూ కాటన్ తో తయారైన దారాలనే మనం వినియోగిస్తూ ఉంటాం. అయితే కొన్ని సంవత్సరాలుగా గాలి పటాలను ఎగరవేసేందుకు చైనా మాంజాను వాడటం మొదలైంది. అయితే ఈ మాంజా తయారీకి చైనీయులు పదునైన గ్లాసు ఉత్పత్తులు, ఇతర రసాయనాలు వాడుతున్న నేపథ్యంలో అవి ప్రాణాంతకంగా మారాయి. పక్షులకు, చివరికి మనుషుల ప్రాణాలు హరించే విధంగా తయారయ్యాయి. అందువల్లే చైనా మాంజాను ఎట్టి పరిస్థితిలో పతంగులు ఎగరవేయడానికి వాడకూడదని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కంటికి కనిపించినటువంటి దారం ఉరితాడు లాగా మారి ఎన్నో ప్రాణాలను తీస్తూ.. కుటుంబాల్లో తీవ్ర శోకాన్ని మిగుల్చుతోంది. అన్యం పుణ్యం తెలియనటువంటి చిన్నారులతో మొదలుకుని.. పెద్ద వాళ్ళ వరకు ఈ దారం వారి కుటుంబాల పాలిట శాపంగా మారింది. అదే.. పతంగులు ఎగురవేసే.. చైనా మాంజ.. ప్రస్తుతం ఈ పేరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. సంక్రాంతి పండగ అనగానే గాలిపటాలు గుర్తొస్తాయి. దానితోపాటు అత్యంత ప్రమాదకరమైన చైనా మాంజా కూడా వణుకు పుట్టిస్తుంది. ప్రతి సంవత్సరంలోనే ఈ ఏడాది కూడా చైనా మాంజ కొందరి కుటుంబాలలో తీరని విషాదాన్ని నింపింది. కొంతమంది గాలిపటాలను ఎగరేస్తూ కరెంటు షాక్



తో చనిపోతే.. మరి కొంతమంది గాలిపటాలు ఎగురవేసే ప్రయత్నంలో బిల్డింగ్‌లపై నుంచి పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయారు. ఇలా గాలిపటాలు చాలా ప్రాణాలు గాల్లో కలిసేలా చేశాయి. అయినప్పటికీ ఏదో ఒక రూపంలో చైనా మాంజా మన దేశంలోకి వస్తున్నది. ప్రమాదాలకు కారణమవుతోంది. చైనా మాంజా వల్ల ఇరు తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడం.. ఇందులో ఒక ఆర్మీ జవాన్ కూడా ఉండటం దారుణాతీ దారుణం. హైదరాబాదులోని లంగర్ హౌస్ ప్రాంతంలో చైనా మాంజా మెడకు తగిలి ఓ ఆర్మీ జవాన్ ప్రాణాలు కోల్పోయాడు. బైక్ మీద వెళ్తున్న ఆర్మీ జవాన్ కోటేశ్వర్ రెడ్డి మెడకు చైనా మాంజా తగిలింది. అది గొంతు భాగంలో లోతులో కోసేసింది. ఫలితంగా తీవ్రంగా రక్తస్రావం అయింది. ఆ రక్తస్రావానికి అతని దుస్తులు, బైక్ ముందుభాగం తడిచిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయాడు. కోటేశ్వర్ రెడ్డి స్వస్థలం విశాఖపట్నంలోని పెద్ద వాల్తేరు. ఈయన కొన్ని సంవత్సరాల నుంచి భారత ఆర్మీలో నాయక్ గా పని చేస్తున్నారు. ఢిల్లీ నుంచి ఇటీవల హైదరాబాద్ ప్రాంతానికి బదిలీ అయ్యారు. రెండు సంవత్సరాల క్రితం ఆయనకు ప్రత్యూష అనే యువతితో పెళ్లయింది. వీరికి ఏడాదిన్నర వయసు ఉన్న భువిక అనే కుమార్తె ఉంది. కుమార్తె, భార్యతో కలిసి కోటేశ్వర్ రెడ్డి హైదరాబాదులో ఉంటున్నారు. భార్య కుమార్తెతో కలిసి శనివారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు లంగర్ హౌస్ ఫ్లై ఓవర్ మీదుగా బైక్ మీద కోటేశ్వర్ రెడ్డి వెళ్తుండగా.. చైనా మాంజా ఆయన మెడకు తగిలింది. కోటేశ్వర్ హెల్మెట్ ధరించినప్పటికీ సరిగ్గా గొంతు వద్ద మాంజా తగలడంతో బైక్ వేగానికి అది లోతుగా గాయం చేసింది . వాస్తవంగా చైనా మాంజాను మనదేశంలో నిషేధించారు. ఎందుకంటే వాటి తయారీలో చైనీయులు అత్యంత ప్రమాదకరమైన వస్తువులను వాడుతుంటారు.. ఆ మాంజాను వాడే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ ఘటనల్లో ప్రాణాలు కూడా పోతున్నాయి. గతంలో ఈ చైనా మాంజా పక్షుల కాళ్లకు చుట్టుకుని చనిపోయాయి. అయితే దీనిపై రెడ్ క్రాస్, బ్లూ క్రాస్ వంటి సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు చైనా మాంజాను మన దేశంలో నిషేధిస్తూ తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు నిషేధం విధించినప్పటికీ ఏదో ఒక రూపంలో చైనా మాంజా మన దేశంలోకి వస్తూనే ఉంది. దీనిని కొంతమంది వ్యాపారులు అక్రమంగా విక్రయిస్తున్నారు. అయితే ఈ మాంజా వల్ల జరిగే ప్రమాదాలు తెలియని కొంతమంది యువకులు దానిని విరివిగా వాడేస్తున్నారు. ఫలితంగా ప్రమాదాలు చోటు చేసు కుంటు న్నాయి. చైనా మాంజాతో పతంగులు ఎగరవేసే వారి చేతులకు కూడా గాయాలవుతున్నాయి. ముఖ్యంగా ఈ మాంజా తయారీలో ముడి గాజు మిశ్రమాన్ని వాడటం వల్ల అది ప్రమాదాలకు కారణ మవుతున్నది. ఇక ఈ చైనా మాంజా వల్ల ఒక ఆర్మీ జవాన్ మృతి చెందిన సంఘటన మర్చి పోకముందే.. తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ముగ్గురు మృతి చెందారు. అత్తాపూర్ లోని ఓ 11 సంవత్సరాల బాలుడు భవనం పై పతంగి ఎగరవేస్తూ ఏసీ బాక్స్ కు తగలడంతో విద్యుత్ ప్రసారమైంది. ప్రమాద తీవ్రతకు ఆ బాలుడు అక్కడికక్కడే మరణం చెందాడు. ఇక ఇక కొంపల్లి నార్త్ ఎన్సీఎల్ క్యాస్కిడ్ గ్రీన్స్ అపార్ట్మెంట్ లో నివాసముంటున్న ఏఎస్ఐ రాజశేఖర్ అల్వాల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారుడు, ఒక కుమార్తె. రాజశేఖర్ రెండవ కుమారుడు ఆకాష్ డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం అపార్ట్మెంట్ ఐదో అంతస్తు పై పతంగి ఎగరవేస్తుండగా అది రెండు అపార్ట్మెంట్ల మధ్య పడింది. పిట్టగోడ నుంచి కిందకు వంగుతూ ఆ పతంగిని తీసే ప్రయత్నంలో ఆకాశ్ పట్టుతప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు అయిన అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడు. నాగర్ కర్నూల్ ప్రాంతంలో జోహేల్(12) అనే యువకుడు కూడా పతంగులు ఎగరవేస్తూ విద్యుత్ తీగల కు తగిలి దుర్మరణం చెందాడు. విద్యుత్ ప్రసార తీవ్రతకు ఆ యువకుడు ఎగిరిపడి మృతి చెందడం విశేషం.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకార్యక్రమానికి లక్షలాదిగా తరలిరావాలి

నందిగామ జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి ఈనెల 19వ తారీకు విజయవాడలో జరుప తలపెట్టిన భార త రాజ్యాంగ నిర్మాత దేశోద్ధారకుడు న్యాయ శాఖా మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చే తుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది ఈ కార్యక్రమానికి నందిగామ ప్రాంతం నుంచి విరివిగా తరలి రావాలని వచ్చే ప్రజలకు రవాణా సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మో హన్రావు ఏర్పాటు చేసినట్లు వైసీపీ నాయకులు ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు మాజీ ఉపాధ్యాయులు పిల్లి జయరాజు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పె సరమెల్లి శేఖర్రావు సజ్జన్ రావు తదితరులు ఒక ప్రక టనలో తెలిపారు

## యువత ప్రతిభకు ప్రోత్సాహమే ఆడుదాం ఆంధ్రా




గుడ్లవల్లేరు ప్రజాపాలన : యువతలో దాగివున్న ప్రతిభను బయటకుతీసి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆడుదాం-ఆంధ్రా ఎంతో ఉపయుక్తంగా వుందని ఎంపిపి కొడాలి సురేష్, ఎంపిడిఓ డి. శ్రీనివాస్ లు పేర్కొన్నారు. బుధవారం గుడ్లవల్లేరు మండలములోని 17 గ్రామ సచివాలయముల పరిధిలోని వాలీబాల్ జట్లకు అంగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. గుడ్లవల్లేరు మండలములోని అంగలూరు లో జరిగిన ఈ కార్యక్రమములలో స్థానిక గ్రామ సర్పంచ్ ఎం. రవికుమార్, ఉప సర్పం రమణ ప్రజా ప్రతినిధులు వాలీబాల్ పోటీలను ప్రాంభించియున్నారు. ఈ వాలీబాల్ ఆటలపోటిలకు ఎంపిపి సురేష్, ఎంపిడివో శ్రీనివాస్ఇవోపిఆర్డీ దిలీప్ కుమార్ , మండల తహశీల్దారు శ్రీ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఎం.జి.ఎన్.ఆర్.జి.యస్.సిబ్బంది.వెలుగు సిబ్బంది. ఎ.ఎన్.ఎం లు సచివాలయ సిబ్బంది, మండలము లోని గ్రామ పంచాయతీ కార్యదదర్శులు ,గ్రామ పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామంలోని యువత ,ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆటల పోటీలు తిలకించి ఆనందించారు. యువతను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఓ మంచి పథకం చేపట్టినందుకు యువత సంతోషం వ్యక్తం చేసారు.

# టిక్కెట్ రాని నేతలపై టీడీపీ గురి..

## టార్గెట్ రాజ్యసభ

తిరుపతి, జనవరి 17:ప్రజాపాలన ప్రతినిధి :చంద్రబాబు రాజ్యసభ ఎన్నికలపై దృష్టి పెట్టారు. ఒకవైపు సాధారణ ఎన్నికల వ్యూహాల్లో ఆయన బిజీగా ఉండగా? ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అందులో ఒక స్థానాన్ని దక్కించుకుంటే ఎన్నికల ముంగిట అధికార పార్టీకి గట్టి దెబ్బ కొట్టవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లో రాజ్యసభ సీటు కొట్టాలని బలమైన ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు ఎత్తుగడలను గమనిస్తున్న జగన్ కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు ఎంపీలు ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యంగా మారింది. ఇందుకు సంబంధించి మార్చిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ డిసైడ్ అయ్యింది. ఈ ముగ్గురు రాజ్యసభ సభ్యులను ఎమ్మెల్యేలు ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రతి 40 మంది ఎమ్మెల్యేలు ఒక ఎంపీ ని ఎన్నుకోనున్నారు. అయితే ఈ లెక్క చూస్తే వైసీపీకి మూడు స్థానాలు దక్కినట్టే. కానీ ఎన్నికల ముంగిట సమీకరణలు మారుతున్నాయి. చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు జగన్ టికెట్లు నిరాకరిస్తున్నారు. దీంతో వారిలో అసంతృప్తి నెలకొంది. అవకాశాలు ఉన్నవారు పక్క పార్టీలో చేరుతున్నారు. మిగతావారు సైలెంట్ అయ్యారు. సరిగ్గా ఇటువంటి సమయంలో రాజ్యసభ ఎన్నికల రావడంతో.. వీరంతా పట్టు బిగించే అవకాశాలు ఉన్నాయి.గత ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాల్లో గెలుపొందింది. టిడిపి 23 స్థానాలకే పరిమితమైంది. జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకుంది. అయితే టిడిపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించారు. అదే సమయంలో వైసీపీ నాయకత్వాన్ని విభేదించి నలుగురు ఎమ్మెల్యేలు టిడిపి వైపు వచ్చారు. గత ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మొత్తం ఆరు స్థానాలకు గాను.. అన్ని సీట్లు వైసిపి దక్కించుకునే ఛాన్స్ ఉంది. కానీ అనూహ్యంగా టిడిపి ఆరో స్థానానికి పోటీ పెట్టింది. టిడిపి నుంచి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలతో కలిపి సునాయాసంగా విజయం సాధిస్తామని వైసిపి భావించింది. కానీ వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంతో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో సైతం అదే రిపీట్ అవుతుందని టిడిపి భావిస్తోంది.తాజాగా జగన్ 25 మంది సిటింగ్లకు మొండి చేయి చూపారు. వారంతా టిడిపి, జనసేన వైపు చూస్తున్నారు. ఎప్పటికి టిడిపికి 23 స్థానాలు ఉన్నాయి. మరో 17 మంది ఎమ్మెల్యేలను ఆకర్షించగలిగితే ఒక రాజ్యసభ స్థానం టిడిపి దక్కించుకునే అవకాశం ఉంది. అందుకే చంద్రబాబు ప్రత్యేక వ్యూహం రూపొందిస్తున్నారు. బలమైన రాజకీయ నేపథ్యమున్న నేతను గుర్తించే పనిలో పడ్డారు. భారీగా ఖర్చు చేయడం ద్వారా రాజ్యసభ స్థానాన్ని సునాయాసంగా కైవసం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే అంత ఖర్చు పెట్టడానికి ఎవరున్నారు? అనే కసరత్తు లోలోపల జరుగుతోంది. ఒకవైపు సాధారణ ఎన్నికలకు వ్యూహాలు రూపొందిస్తూనే.. మరోవైపు రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి కీలక బాధ్యతలను సీనియర్లకు అప్పగించినట్లు సమాచారం. అయితే ఎవరు పోటీ చేస్తారన్న దానిపై చివరి వరకు గోప్యత పాటించాలని చంద్రబాబు భావిస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కాంగ్రెస్ తో టచ్ లోకి వైసీపీ అసంతృప్తులు




గుంటూరు,జనవరి 17,ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ పై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల్లో బలం పెంచు కోవాలని చూస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. ఒకప్పుడు 30 శాతం కంటే అధిక ఓట్లతో బలంగా ఉంటే ఆ పార్టీ.. కిందకి పడిపో యింది. ఏకసంఖ్య కూడా దాటడం లేదు. దీంతో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. అయితే పక్కన ఉన్న కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేసుకుంది. దీంతో ఏపీపై పట్టు బిగించాలని చూస్తోంది. వైఎస్ షర్మిల ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంది. ఏపీ పగ్గాలు అందించేందుకు కసరత్తు చేస్తోంది. సరిగ్గా ఇప్పుడే ఏపీ రాజకీయాలను కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మార్చాలని షర్మిల భావిస్తున్నారు. తన రాజకీయ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని చూస్తున్నారు.ఏపీలో అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ అభ్యర్థులను మార్చి జగన్ సంచలనాలకు కారణమవుతున్నారు. ఇప్పటివరకు మూడు జాబితాలను ప్రకటించారు. 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో 24 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించారు. వీరిలో ఆళ్ల రామకృష్ణారెడ్డి, కాపు రామచంద్రా రెడ్డి లాంటి కొందరు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేశారు. కొలుసు పార్థసారథి సైతం పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరను న్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని వంశీ జనసేనలో చేరుతానని ప్రకటించారు.అటు టిడిపి, జనసేన కూటమి ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించలేదు. కూటమిలోకి బిజెపి వస్తుందని అంతా భావిస్తున్నారు. ఈసారి తెలుగుదేశం పార్టీ జనసేనతో పాటు బిజెపికి కొన్ని సీట్లు త్యాగం చేయాల్సి ఉంటుంది. అయితే అవే సీట్లు అన్నది తెలియడం లేదు. సంక్రాంతి సందర్భంగా 25 మందితో జాబి తాను ప్రకటించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోను సైతంవిడుదల చేయడానికి కసరత్తు చేస్తున్నారు. కూటమి అభ్యర్థుల ప్రకటన వచ్చిన తర్వాత చాలా రకాల మార్పులు జరిగే అవకాశం ఉంది. కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీలోని అసంతృప్త నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి టచ్ లోకి వెళ్లారు. వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోయినా.. ఉనికి చాటుకునే అవకాశాలు ఉన్నాయి. 2029 లో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఏపీలో క్రియాశీలకంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. అందుకే భవిష్యత్తును వెతుక్కుంటున్న చాలామంది నాయకులు కాంగ్రెస్ పార్టీని ఆశ్రయిస్తున్నారు.ఎన్నికల్లో ప్రధాన పార్టీల గెలుపోటములు కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపనున్నాయి. ఒకవేళ వైసీపీ ఓడిపోతే మాత్రం ఆ పార్టీలోనే సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చెంతకు చేరే అవకాశం ఉంది. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకున్నా.. వీలైనంతవరకు ఎక్కువ స్థానాలు దక్కించుకున్నా.. అదే సమయంలో ఏపీలో వైసిపి ఓటమి చవిచూసినా కాంగ్రెస్ పార్టీ దశ మారినట్టే. వైసీపీ నుంచి నేతలు క్యూ కడతారు. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకునే అవకాశం ఉంటుంది. 2029 ఎన్నికల్లో విజయానికి చేరువయ్యేందుకు మార్గాన్ని సుగమం చేసుకునే ఛాన్స్ ఉంది.

## బద్వేల్ ఇంచార్జ్ రోశన్న ఇంటింటా టిడిపి కార్యక్రమం




ప్రజా పాలన ప్రతినిధి కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని పోరుమామిళ్ల బూతు నెంబర్ 17 మరియు 63 64 బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమమునకు వందలాది టిడిపి కార్యకర్తలు మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్ హుస్సేన్ కరిముల్లా షరీఫ్ తెలుగు యువత అధ్యక్షులు సీతా బాలాజీ మరియు కడప మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాలకుంట్ల దానం దాసరపల్లి రవేష్ బొజ్జ చిన్నబాబు మరియు యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## సమసమాజ స్థాపనకు ప్రతిఒక్కరం పాటుపడదాం : ఎంపిడివో శ్రీనివాస్

గుడ్లవల్లేరు ప్రజాపాలన : సామాజిక న్యాయం పాటిస్తూ డాక్టర్ అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని




గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దారపు శ్రీనివాస్ కోరారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన సామాజిక న్యాయ శిల్పం అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవం పురస్కరించుకుని బుధవారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్ర పటానికి ఎంపిపి కొడాలి సురేష్ పూలమాలాంకృతం చేయగా, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్ కోటప్రోలు నాగు, అక్కయ్య లు మరియు విస్తరణాధికారి దిలీప్, పంచాయతీ కార్యాదర్శులు నరసింహారావు, రమేష్, ఎలీష, సచివాలయ సిబ్బంది పాల్గొని డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించి, అంబేద్కర్ స్మృతివనం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రచారాలల్లో పాటలే...

నెల్లూరు, జనవరి 17,ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ రాజకీయాల్లో పాటల పంచాయితీ పొలిటికల్ హీట్ పుట్టిస్తుంది. ఎలాగైనా అధికారంలోకి రావడం కోసం తమ ముందున్న అన్ని అవకాశాలను అనుకూలంగా మార్చు కుంటున్నాయి టీడీపీ ,వైసీపీ,జన సేన ఏటిపిపి పార్టీలు. ఇటీవల ఏపీలో అన్ని వర్గాల ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. అందులో భాగంగానే పోటా పోటీగా పాటలను సిద్ధ చేసి తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో రిలీజ్ చేస్తున్నాయి. ఇప్పటికే టీడీపీ, వైసీపీ, జన సేన పార్టీలు ఏటిపిపి పాటలను సిద్ధం చేసి ఒక్కొక్కటి విడుదల చేస్తున్నాయి. నాలుగు పార్టీలు పోటా పోటీగా పాటలను విడుదల చేయడం వెనుక ప్రధాన కారణం తమకు దూరంగా ఉన్న వర్గాలను దగ్గర చేసుకోవడమే. ఇటీవల చిన్న ,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా యూజర్స్ గా ఉన్నారు. యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి వాటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీనితో మూడు పార్టీల నేతలు వాటిని తమ ప్రచార అస్త్రంగా మార్చుకున్నాయి. యూట్యూబ్ షాట్స్, ఇన్‌స్టా రీల్స్ లో వైరల్ చేసేందుకు శ్రద్ధ తీసుకున్నాయి. ప్రోఫెషనల్ మ్యూజిక్ డైరెక్టర్లు, లిరిసిస్ట్, యాక్టర్స్, సింగర్స్, ఎడిటర్స్, డీవోపీలతో పాటలు సిద్ధం చేసి ప్రజల్లోకి వెళ్ళేలా ప్రమోట్ చేస్తు న్నాయి. వాటిలో ప్రత్యేకించి బాషా, యాసా, వేషం, సంస్కృతి, అభివృద్ధి, పరిపాలన, పార్టీ విధానాలు, సంక్షేమం పేరుతో మూడు పొలిటికల్ పార్టీలు ప్రచారంలో పాటలు విడుదల చేస్తూన్నాయి.











అయితే ఏపీలో పొలిటికల్ పార్టీలు పాటలు సిద్ధం చేసి వాటిని తమకు అనుకూలంగా మార్చు కోవడం కొత్త అంశం కానప్పటికీ గత రెండు పర్యాయాలుగా ఎన్నికలు సమీపించే కొద్దీ పాటలు విడుదల చేస్తున్న ట్రెండ్ ఏపీ రాజకీయాల్లో పెరిగింది. గతంలో ఎన్నికల ప్రచారం కోసం ప్రజల్లోకి వెళ్ళేలా నేతల స్పీచ్‌లు, హామీలు సిద్ధం ప్రమోట్ చేస్తే ఈ మధ్య కాలంలో అందుకు బిన్నంగా స్పెషల్ సాంగ్స్ తో ప్రజల్లోకి వెళ్తున్నారు మూడు పార్టీల నేతలు.ఇ ప్పటికే టీడీపీ, జన సేన, వైసీపీ పార్టీలు పాటలు సిద్ధం చేసి మరీ తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో విడుదల చేయగా ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతు న్నాయి.పోటా పోటీగా పాటలు సిద్ధం చేయడం వెనుక ప్రధాన కారణం ఏపీలో ప్రజల్లో వచ్చిన మార్పును తమకు అనుకూలంగా మార్చుకోవడం కోసమని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎపిలో ఈ కల్చర్ రావడం వెనుక భారీ స్ట్రాటజీ ఉందని అంటున్నారు . 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ముగిసిన తరువాత (రావాలి జగన్ కావాలి జగన్) అంటూ వైసీపీ విడుదల చేసిన పాట అప్పట్లో పొలిటికల్ సర్కిల్స్ సంచనలనం సృష్టించింది. ఏపీ రాజకీయాల్లో ట్రెండ్ సెట్టర్ గా జగన్ మోహన్ రెడ్డిని నిలపడంలో రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ కూడా రాజకీయాలకు దూరంగా ఉన్న చాలా మందిని దగ్గర అయ్యేలా చేసింది. ఒక దశలో రాజకీయ ప్రత్యర్థులు కూడా తమ ప్రచారంలో అలసిపోయి రావాలి జగన్ కావాలి జగన్ అనే పాటను హమ్ చేసేలా ఉందని ఆ సాంగ్ వింటుంటే నాకు కూడా గూస్ బమ్స్ వచ్చాయని ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి. ఆదే స్థాయిలో జగన్ గెలుపు ఉండేలా ఇంపాక్ట్ క్రియేట్ చేసిన సాంగ్ ఇప్పటికీ ట్రెండ్ సెట్టర్ గా ఉంది. నాటి నుంచి నేటి వరకు 33మిలియన్ వ్యూస్ తో దూసుకుపోతుంది. జగన్ కోసం ప్రత్యేకంగా ఐ ప్యాక్ రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ సిద్ధ చేయగా నేటికీ కూడా ప్రతి సభలో వైఎస్ జగన్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.ఏపీలో సాంగ్స్ రిలీజ్ చేయడం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. గత ఎన్నికలకు కొద్ది నెలల ముందే రావాలి జగన్ కావాలి జగన్ తరహాలో మరో ప్రత్యేక సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది వైసీపీ. జగన్ కనెక్ట్స్ పేరుతో తమ అఫిషియల్ అకౌంట్లో (జెండాలు జత కట్టడం మీ అజెండా. జనం గుండెల్లో గుడి కట్టడమే జగన్ అజెండా.) (కుర్చీలో కూర్చోవడం మీ అజెండా కుర్చీలో ప్రజలు కూర్చోబెట్టడం ప్రజల అజెండా) అంటూ సాంగ్ రిలీజ్ చేసింది వైసీపీ. ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పాటు 1మిలియన్ దిశగా దూసుకుపోతోంది. ఇక మరోవైపు టీడీపీ సైతం ప్రజల్లోకి వెళ్ళేలా ప్రత్యేకంగా సాంగ్స్ సిద్ధం చేస్తుంది. అందులో భాగంగానే తాము ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేసేలా ఒక్కో హమిపై ఒక్కో పాటను రిలీజ్ చేస్తుంది టీడీపీ. మహా శక్తి పేరుతో మహిళల కోసం టీడీపీ అమలు చేస్తామని చెప్పిన హామీలకు సంబంధించిన పాటను రిలీజ్ చేసింది.తెలంగాణ ఫోక్ సింగర్స్ డాన్సర్లతో కలిపి ఎన్నియాలో ఎన్నియాలో అంటూ సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది టీడీపీ. తాము అధికారంలో వస్తే ఏ హామీలు అమలు చేస్తాము అనే అంశాలను ఇందులో ప్రస్తావించింది.జనసేనా సైతం టీడీపీ, వైసీపీలకు పోటీగా పాటను సిద్ధం చేసి తమ అఫిషియల్ అకౌంట్ లో విడుదల చేసింది జన సేన (పరశురాముడు వచ్చినాడురో చూడన్నా., ప్రజల కొరకు నిలిచినాడురో పవనన్న) అంటూ స్పెషల్ సాంగ్ రిలీజ్ చేసి ంది.ప్రభుత్వ వైఫల్యాలపై పవన్ కళ్యాణ్ చేసిన పోరాటం ప్రభుత్వం స్పంది ంచిన తీరును ప్రస్తావిస్తూ సాంగ్స్ సిద్ధం చేస్తుంది జన సేన పార్టీ మొత్తానికి ఎపిలో ఎన్నికల సంగతి ఏమో కానీ పాటల పంచాయితీ అప్పుడే మొదలైంది. ప్రత్యర్థులను టార్గెట్ చేసేలా ఎవరికి వారు తమకు అనుకూ లంగా పాటలు విడుదల చేస్తున్నారు చూడాలి మరి ఈ పాటలు ఏ మేరకు ఫలితాన్ని ఆయా పార్టీలకు ఇస్తాయో.

# అన్న అటు... చెల్లి ఇటు..

## మరి అమ్మ ఎటూ



విజయవాడ,,ప్రజా పాలన ప్రతినిధి :ఏపీ కాంగ్రెస్ పార్టీకి వైఎస్ షర్మిల కొత్త అధ్యక్షురాలుగా నియ మితుల య్యారు. ఏపీలో ఆయన సోదరుడు జగన్ మోహన్ రెడ్డి సొంత పార్టీ వైఎస్ఆర్‌సీపీ ద్వారా ముఖ్యమంత్రిగా ఉన్నారు. పార్టీ కోసం షర్మిల పాదయాత్ర సహా చాలా కష్టపడ్డారు. అయితే కారణాలేంటో తెలియదు కానీ చెల్లి షర్మి లను జగన్ దూరం పెట్టడంతో ఆ మె తన రాజకీయ లక్ష్యాలను అందుకోవడానికి తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు. కానీ అక్కడి రాజకీయ పరిస్థితుల్ని చూసిన తర్వాత మనసు మార్చుకుని ఏపీకి వచ్చేశారు. తండ్రి వైఎస్ జీవితాంతం ఉన్న కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులయ్యారు. అంటే అన్నతో చెల్లి పోటీ పడబోతున్నారు. మరి వీరిద్దరిలో తల్లి విజయలక్ష్మి మద్దతు ఎవరికి ఉండబోతోంది ?షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు విజయమ్మ పూర్తి మద్దతుగా నిలిచారు. పిల్లలిద్దరూ చెరో రాష్ట్రంలో రాజకీయం చేయాలని దేవుడు రాసి పెట్టారని చెప్పుకున్నారు. తెలంగాణలో వైఎస ఆర్‌సీపీ పోటీ చేయడం లేదు కాబట్టి అన్నా చెల్లెళ్ల మధ్య సవాల్ జరిగే అవకాశం కనిపించ లేదు.అందుకే విజయమ్మకు కూడా ఇద్దరి మధ్య ఎవరో తేల్చుకోవాల్సిన అవసరం రాలేదు. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. షర్మిల తెలంగాణ నుంచి ఏపీకి వచ్చేశారు. షర్మిల నేరుగా తన అన్నతో ఢీకొనడానికి ఇష్టం లేకే తెలంగాణలో పార్టీ పెట్టారని గతంలో ప్రచారం జరిగిదం?. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీలో తాను స్థాపించిన పార్టీని విలీనం చేసేసి ఏపీలో తన అన్నను గట్టిగా ఢీకొనాలనే ధృఢ సంకల్పంతో షర్మిల రెడీ అయ్యారు. రాజకీయాల్లోకి వచ్చాక బలమున్న చోటే వెదుక్కోవాలి. లేకపోతే కష్టం. ఈ సూత్రం తెలియకుండా షర్మిల రాజకీయం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో ఆమె ప్రభావం దాదాపుగా లేదని ఇక ఏటూ తేల్చుకో వాలను కుంటున్నారు కాబట్టి మొహ మాటాలు వదిలే యాలని అనుకున్నారని చెబు తున్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షు రాలిగా షర్మిల వంద శాతం పార్టీ కోసం పని చేసే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో పిల్లల్లో విజయమ్మ సపోర్ట్ ఎవరికి అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు విజయమ్మ కూతురు వైపే మొగ్గు చూపారు. కూతురుకు అం డగా నిలవడమే ప్రాధాన్య తాం శంగా తీసుకున్నారు. వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా రాజీనామా చేసినప్పుడు అదే చెప్పారు. ఇద్దరు బిడ్డలు రెండు రాష్ట్రాల్లో రాజకీయం చేస్తారని చెప్పారు. కానీ ఇప్పుడు ఒకరిపైకి ఒకరు రాజకీయం చేసే పరిస్థితులు వచ్చాయి. షర్మిల ఏపీకి వచ్చేయాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత షర్మిలను కట్టడి చేయాలని విజయమ్మపై జగన్ ఒత్తిడి తెచ్చారన్న ప్రచారం జరిగింది. తన ఇద్దరు పిల్లలు తనకు రెండు కళ్లని విజయమ్మ చెబుతూ వస్తున్నారు. అప్పుడు ఆమె రెండు కళ్లల్లో ఏదోక కంటికే ప్రాధాన్యం ఇవ్వక తప్పదన్న వాదన వినిపిస్తోంది. షర్మిళ వైపే విజయమ్మ నిలబడితే జగనుకు నైతికంగా భారీ దెబ్బ తగిలినట్టే భావిస్తారు. ఇప్పటికే తల్లి.. చెల్లెలను పట్టించుకోవడం లేదనే విమర్శలను జగన్ ఎదుర్కొంటున్నారు. ఇక షర్మిళ నేరుగా ఏపీ రాజకీయ రంగంలోకి దూకారు కాబట్టి నేరుగా జగన్ను విమర్శించే పరిస్థితి వస్తుందిమద్దతు ఇవ్వకుండా విజయమ్మ తటస్థంగా ఉంటారని వైసీపీ వర్గాలు నమ్ముతున్నాయి. కానీ ప్రస్తుతం విజయమ్మ షర్మిల వద్దే ఉంటున్నారు. రెండు, మూడు సార్లు షర్మిలతో కనిపిస్తే.. కుమార్తెకే ఆమె మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

# సామినేని పార్టీ మార్పు తప్పదా



విజయవాడ, జనవరి 17,ప్రజాపాలన ప్రతినిధి : వైఎస్ఆర్‌సీపీలో వలసల చర్చ జోరుగా సాగుతోంది. తాజాగా ఉమ్మడి కృష్ణా జిల్లా జగ్గయ్య పేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేనలో చేరే అవకాశం ఉందని ప్రచారం ఊపందుకుంది. వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరుతానని ఇప్పటికే ప్రకటించిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరికి సామినేని ఉదయభాను సన్నిహితుడు. బాలశౌరి .. పార్టీ మారాలని సామినేని ఉదయభానుపై ఒత్తిడి తెస్తున్నట్లుగా తెలుస్తోంది. జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సీనియర్ నేత. వైఎస్ కుటుంబానికి సన్నిహితుడు. అయితే ఆయనకు ఈ సారి టిక్కెట్ ఉంటుందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. నియోజకవర్గంలో ఆయనపై చాలా వ్యతిరేకత ఉందని.. అందుకే కొత్త అభ్యర్థి కోసం చూస్తున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల మైలవరం ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్ జగ్గయ్య పేట నుంచి పోటీ చేయాలని హైకమాండ్ సూచించినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో తనకు టిక్కెట్ ఇవ్వరేమో అన్న సందేహంలో ఉదయభాను ఉన్నారు. నిజానికి వైసీపీ గెలిచిన తర్వాత ఉమ్మడి కృష్ణా జిల్లాలో తనకు మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలు ఆయన పేరు పరిగణనలోకి తీసుకోలేదు. అయితే విప్ పదవి, టీటీడీ బోర్డు మెంబర్ పదవి ఇచ్చారు. కానీ మంత్రి కావాలన్న ఆయన లక్ష్యం నెరవేరలేదు. జనసేన పార్టీలో చేరితే జగ్గయ్య పేట నుంచి కాకుండా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టిక్కెట్ కేటాయిస్తామని జనసేన వర్గాలు ఆఫర్ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. పొత్తులో భాగంగా విజయవాడ వెస్ట్ జనసేనకు కేటాయిస్తారని చెబుతున్నారు. అయితే అక్కడ ఐదేళ్లుగా పోతిన మహేష్ పని చేసుకుంటున్నారు. ఆయనకే టిక్కెట్ వస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇప్పుడు సామినేని ఉదయభాను పార్టీలో చేరి టిక్కెట్ ఎగరేసుకుపోతే ఎలా అని ఆయన వర్గీయులు వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో జనసేన నేతలు... సామినేని ఉదయభానుతో చర్చలు జరుపుతున్నారు. పోతిన మహేష్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నారు. సామినేని ఉదయభాను కూడా తన క్యాడర్ తో మాట్లాడుతున్నారు. విజయవాడ వెస్ట్ నుంచి పోటీ చేస్తే ఎలా ఉంటుందన్న చర్చల్లో ఉన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని.. టీడీపీ, జనసేన కూటమికి మంచి అవకాశాలు ఉంటాయని విస్తృతంగా ప్రచారం జరుగుతున్న సమయంలో జనసేన తరపున సీనియర్ నేతగా ప్రభుత్వం ఏర్పడితే కేబినెట్‌లోనూ చోటు దక్కవచ్చని ఆయనను మోటివేట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపై ఆయన రెండు, మూడు రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జనసేనలో చేరుతున్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతున్న తరుణంగా ఎమ్మెల్యే సామినేని ఉదయభాను స్పందించారు. అలాంటిదేమీ లేదని.. పుకార్లు నమ్మవద్దని కోరారు. తాను వైసీపీలోనే ఉన్నానన్నారు.

# అనంతలో నాలుగో జాబితా టెన్షన్

అనంతపురం, జనవరి 17,ప్రజాపాలన ప్రతినిధి : అధికార వైసీపీకి సంబంధించిన మార్పులు, చేర్పులు ఏపీ రాజకీయాల్లో ఆసక్తిని పెంచేశాయి. ఇప్పటికే మూడు జాబితాలు విడుదల కాగా.. సంక్రాంతి పండగ అనంతరం మరో జాబితాను రిలీజ్ చేసేందుకు వైసీపీ అధినాయకత్వం సిద్ధమవుతోంది. ఇందులో ఇంకెన్ని మార్పులు ఉంటాయనే దానిపై సర్వత్రా ఆశక్తి నెలకొంది.ఒకట్రెండు రోజుల్లో నాలుగో జాబితా విడుదలకు రెడీ అవుతోంది. మొదటి లిస్ట్‌లో 11 మందిని మార్చగా.. సెకెండ్ లిస్ట్‌లో 27 మందిని మార్చారు. మూడో లిస్ట్‌లో 21 మంది ఇన్‌ఛార్జులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం మూడు జాబితాల్లో 59మందికి వైసీపీ అధినేత వైఎస్ జగన్ టికెట్లు ఖరారు చేశారు. ఈ నాలుగో లిస్ట్ పై అన్ని జిల్లాల్లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇది పీక్స్‌లో ఉంది. ఇప్పటికే జిల్లాలో సగం నియోజకవర్గాలకు అభ్యర్థులు ఖరారు అయ్యాయి. మిగిలిన నియోజకవర్గాల నేతలకు టెన్షన్ మొదలైంది. ముఖ్యంగా సింగనమల, మడకశిర నియోజకవర్గాల్లో ఉత్కంఠ నెలకొనింది. ఈ రెండు నియోజకవర్గాల ఎస్సీ నియజకవర్గాలే. సింగనమల నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా జొన్నలగడ్డ పద్మావతి ఉన్నారు. ఈ నియోజకవర్గంలో అభ్యర్థిని మారుస్తారని ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ కేవలం ఊహాగానాల అని టికెట్ తమదేననే ధీమాతో ఉన్నారు సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి. మరో ఎస్సీ నియోజకవర్గం మడకశిరలో అభ్యర్థి మార్పు కన్ఫామ్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మడకశిర ఎమ్మెల్యేగా డాక్టర్ తిప్పేస్వామి ఉన్నారు. అధిష్ఠానం ఇప్పటికే ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి టికెట్ లేదు అన్న సంకేతాలు అందాయన్నది సమాచారం. మడకశిర నియోజకవర్గానికి కొత్త అభ్యర్థిగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేతగా, పోలీసు అధికారి సీఐ శుభకుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సీఐ శుభకుమార్ కూడా ఈ మధ్యే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఆ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోందిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడదుల చేస్తున్న ప్రతి జాబితాలో కూడా ఒక ఎస్సి నియోజకవర్గం అభ్యర్థిని మారుస్తూ వస్తున్నారు. సమాజీకవర్గాల వారిగా అన్ని కులాలకు సమన్యాయం చేయాలన్న ఆలోచన లతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని పార్టీ పెద్దలు చెబుతున్న పరిస్థితి. వైసీపీలో మార్పులుచేర్పులపై అసంతృప్త రాగాలు వినిపిస్తున్నా.. నిరసనలు కంటిన్యూ అవుతున్నా? వైసీపీ అధిష్టానం లెక్కచేయడం లేదు. ఎన్నికల నాటికి అంతా సర్దుకుంటుందనీ.. అప్పటి వరకు మరిన్ని మార్పులు ఉంటాయని స్పష్టం చేస్తోంది.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ ను విడుదల చేసిన విజయసాయిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్



తాడేపల్లి జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధితాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సామాజిక సమతా సంకల్పం సభ, సామాజిక న్యాయ మహా శిల్పం పేరుతో "డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆ విష్కరణ" పోస్టర్‌ను రాజ్యసభ సభ్యులు విజయసా యిరెడ్డి, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, ఎంపీ నందిగాం సురేష్, మంత్రి మే రుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎ మ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కు మార్ గారు మాట్లాడుతూవిజయవాడ నడిబొడ్డున సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ మహా శిల్పం గొప్ప సామాజిక న్యా యానికి నిలువెత్తు రూపంగా నిలుస్తుందన్నారు. భార త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ యాలను, ఆలోచనలను తూచా తప్పకుండా పూర్తి స్థాయిలో అమలు చేసి బడుగు, బలహీన, దళిత వర్గాలకు ఉన్నత అవకాశాలు కల్పించి అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి కే దక్కిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మహిళా సాధికారత, సామాజిక సాధికా రత, దళితులను రాజ్యాధికారంలో భాగం చేయటం ఉండే లక్ష్యాలను సీఎం జగన్ కొనసాగిస్తున్నారని వివరించారు. ఈనెల 19 న రాష్ట్ర చరిత్రలోనే అద్భు త ఘట్టంగా జరుగుతున్న విగ్రహావిష్కరణ కార్యక్ర మానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని.బాబాసాహెబ్ అంబేద్కర్ ను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప లు కార్పొరేషన్ల చైర్మన్లు, రాష్ట్రస్థాయి ఎస్సీ నేతలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

